www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
15-05-2025
సంపుటి : 02 | సంచిక : 09 | పేజీలు : 13 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా॥ కాచం సత్యనారాయణ
CMD

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ

- ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరించిన దళాధిపతులు
- త్రివిధ దళాలు పోరాడితన తీరును అభినందించిన ద్రౌపది ముర్ము

**విశ్వంభర, నేషనల్ బ్యూరో** : భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాదిపతులు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వివరాలను అధికారులు రాష్ట్రపతికి వివరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును ఈసందర్భంగా రాష్ట్రపతి అభినందించారు.



## సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణస్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీముర్ము
- సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తి గవాయ్

**ఢిల్లీ:** సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి తోపాటు, కేంద్ర మంత్రులు, ఇతర అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం.. మిగతా2లో...



## బతుకమ్మ ఆడిన సుందరీ మణులు

హన్మకొండలోని హరిత కాకతీయ రిసార్టు వద్ద సందడి చేసిన మిస్‌వరల్డ్ కంటెస్టెంట్లు


2

### జూన్ 2 నుంచి
## రెవెన్యూ సదస్సులు

- రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ఈ నెల 5 నుంచి 30వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో సదస్సులు
- భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2





### ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు
## లొంగవద్దు

- ఎన్నో గొప్ప సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఎన్నో దశాబ్దాల క్రితం కట్టిన ప్రాజెక్టులు చెక్కు చెదరలేదు
- రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది
- కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు
- కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది
- ప్రాజెక్టు ఎలా కట్టకూడదో కాళేశ్వరంను చూసి నేర్చుకోండి
- కొత్తగా నియమితులైన అభ్యర్థులు అవినీతికి పాల్పడకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి
- త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి



ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో**

హైదరాబాద్‌లోని జలసౌధలో నీటిపారుదల శాఖలో కొత్తగా నియమితులైన ఏఈ, .జెటీవోలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని శాఖలలో నీటిపారుదలశాఖ అతి ముఖ్యమైనది అని, ఎందుకంటే రైతు పండించే పంటలకు సకాలంలో నీళ్ళు అందించేందుకు 24 గంటలు శ్రమించే విభాగం ఇదేనని అన్నారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఎన్నో గొప్ప సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదిమాత్రమే అని కొనియాడారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే.. మిగతా2లో...

### ఆదాయం లేకపోయినా..
## అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం

- గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టింది
- ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెడితే.. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయింది
- ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా.. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు



### పంట నష్టపోయిన
## రైతులను ఆదుకుంటాం

రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం
అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం వివరాలను సేకరిస్తున్నాం
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల... 

2



## ఉగ్రవాదాన్ని అణచివేయాలి

- కాల్పుల విరమణలో మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరం
- డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయడంపై అభ్యంతరం
- సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ
- ఆపరేషన్ కగార్ ఆపడం శుభపరిణామం : బీవీ రాఘవులు



2

### అమెరికాలో
## నల్గొండ విద్యార్థిని మృతి

- అమెరికాలో అగ్రికల్చర్ ఎమ్మెస్సీ చదివిన ప్రియాంక
- అరుదైన రక్త క్యాన్సర్ అక్యూట్ మైలోయిడ్ లుకేమియా ఉన్నట్లు నిర్ధారణ
- బ్రెయిన్ డెడ్ కావడంతో ప్రాణాలు కోల్పోయిన ప్రియాంక

2



### రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నలుగురు
## ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి
- హాజరైన సీఎం రేవంత్, సీఎస్ రామకృష్ణారావు

2



## బతుకమ్మ ఆడిన సుందరీ మణులు



**విశ్వంభర, హనుమకొండ :** మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హెరిటేజ్ టూర్ లో భాగంగా బుధవారం హన్మకొండ, వరంగల్ పర్యటనకై సందర్శించిన వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బతుకమ్మ పండుగ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి ప్రత్యేకతను ఆస్వాదిస్తూ స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆట పాటలాడారు. విదేశీ అతిథులను హరిత కాకతీయ హోటల్ వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇతర అధికారులు స్వాగతించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మహిళల చీరల వేషధారణ, బతుకమ్మ కళ, సంప్రదాయం విదేశీ సుందరీమణులను మంత్ర ముగ్ధులను చేసింది.దేశాధినేతల స్థాయిలో ఏర్పాటైన ఈ స్వాగత కార్యక్రమం స్థానిక ప్రజల్ని, సందర్శకుల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతిలోని మహిళా పరంపర, బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ దృష్టికి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. అలాగే.. హన్మకొండ లోని వెయ్యి స్తంభాల ఆలయం చేరుకున్న సుందరీమణుల కు స్వాగత గీతం తో ఆహ్వానం పలికారు చిన్నారులు.

## అమెరికాలో నల్గొండ విద్యార్థిని మృతి

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** ఇటీవల కాలంలో అమెరికాలో భారత విద్యార్థుల మృతులు పెరిగిపోతున్నారు. వివిధ కారణాలతో చదువు కోసం వెళ్లిన వారు తమ ప్రాణాలు పొగొట్టుకొని వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నారు. వీరిలో అత్యధికంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే అధికంగా ఉంటున్నారు. అయితే ఇలాంటి విషాద సంఘటనే తాజాగా మరొకటి చోటు చేసుకుంది. తెలంగాణలోని నల్లగొండ జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని మృతి చెందినట్లు సమాచారం అందించారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా అమెరికాలో అగ్రికల్చర్ ఎమ్మెస్సీ చదివిన ప్రియాంక.. బ్రెయిన్ డెడ్ కావడంతో ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది.
ప్రియాంకది నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం, పందెనపల్లి గ్రామం. ఆమె మరణ వార్తతో ప్రస్తుతం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హంట్స్‌విల్లే లోని అలబామా విశ్వవిద్యాలయం నుండి ఇటీవల గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన.. ఆమె తన మాస్టర్స్ డిగ్రీని కూడా పూర్తి చేసింది. ఆమె ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో ఉంది. తన కుటుంబానికి సహాయం చేయడానికి,విద్య కోసం పొందిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉద్యోగం కోసం వెతుకుతోంది. కానీ ఉహించని విధంగా ప్రియాంక కలకలు ఒక్కసారిగా చెదిరిపోయాయి. మే 5న ఆమెకు ఎముక మజ్జను ప్రభావితం చేసే అరుదైన రక్త క్యాన్సర్ అయిన అక్యూట్ మైలోయిడ్ లుకేమియా ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఆమెను హంట్స్‌విల్లే అత్యవసర గదికి తరలించారు. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో, ఆమెను అలబామాలోని యూఏబీ ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు, ఆమె మెదడులో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం జరిగి స్పృహ కోల్పోయింది. చికిత్స కొనసాగించిన తర్వాత, మే 7న బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు తెలిపారు. కాగా ఈ రోజు తెల్లవారుజామున ఆమె తన ప్రాణాలు కోల్పోయింది.

## రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నలుగురు ప్రమాణ స్వీకారం

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా సీనియర్ జర్నలిస్టులు పీవీ శ్రీనివాస్, అయోధ్య రెడ్డి, న్యాయవాదులు దేశాల భూపాల్, మోహిసినా పర్వీన్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వారితో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ కె. రామకృష్ణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్టీఐ కమిషనర్లకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. వీరు పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల పాటు లేదా వయసు 65 ఏళ్లు నిండే వరకు వారు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లుగా కొనసాగుతారు. కాగా తెలంగాణలో గత కొంత కాలంగా ఆర్టీఐ కమిషన్ ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి జోక్యంతో ఇటీవలే కమిషన్ నియామకాన్ని ప్రభుత్వంరాష్ట్ర సమాచార కమిషనర్లుగా నలుగురు ప్రమాణ స్వీకారం చేపట్టింది. ఆర్టీఐ ప్రధాన సమాచార కమిషనర్ గా ఐఎఫ్ఎస్ అధికారి జి.చంద్రశేఖర్ రెడ్డి గత శుక్రవారమే బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

## ఉగ్రవాదాన్ని అణచివేయాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ఉగ్రవాదాన్ని అణచివేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్‌పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. భారత్‌పాక్‌ల మధ్య మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరమన్నారు. హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించాలన్నారు.

### ఆపరేషన్ కగార్ ఆపడం శుభపరిణామం: బీవీ రాఘవులు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడం శుభపరిణామమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని కోరారు.

### ఎన్నికల ముందు రేవంత్‌కు తెలియదా?: జాన్ వెస్లీ

ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి సీఎం రేవంత్ రెడ్డికి తెలియదా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి మాట మార్చుతున్నారన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.




# ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలం తోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ఆ ప్రాజెక్టులు చెక్కు చెదర లేదని.. కానీ రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది'' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఇపుడు నియామక పత్రాలు అందుకున్న మీరు ఒక ప్రాజెక్టు ఎలా కట్టకూడదో కాళేశ్వరం, సుందిళ్ళ, మేడిగడ్డ ను చూసి నేర్చుకోవాలని తెలిపారు. లక్ష కోట్లు ఖర్చు పెడితే 50 వేల ఎకరాలకు కూడా నీళ్ళు ఇవ్వని దుర్మార్గపు పాలన చేసింది గత ప్రభుత్వం అని మండిపడ్డారు. గాడిద చేయాల్సిన పని గాడిద.. గుర్రం చేసే పని గుర్రమే చేయాలని అని తెలిపిన సీఎం.. ఎవరు చేసే పని వారే చేయాలని.. మీ ఇంజనీర్లు ప్రాజెక్టులు కట్టే పని చేయాలని.. రాజకీయ నాయకులు హెలికాప్టర్లలో మీది నుంచి చూస్తూ ఇంజనీరింగ్ లో వేలు పెడితే అలా ప్రాజెక్టులు కుప్పకూలి, లక్షల కోట్ల ప్రజాధనం సముద్రం పాలు అవుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో గులాబీ పార్టీ కట్టిన ప్రాజెక్టులు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉందన్నారు. నాయకుల మాటలు వింటే జైల్లో చిప్పకూడు తినాల్సింది మీరేనని.. ఆ విషయం గుర్తు పెట్టుకొని, ఎక్కడా అవినీతికి పాల్పడకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని కొత్తగా నియమితులైన అభ్యర్థులకు సూచించారు.
ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సులభతరంగా అనుమతుల ప్రక్రియ

- దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి తెర
- లైడార్ సర్వేతో వనరుల మ్యాపింగ్
- అన్ని విభాగాల విభజనలో ఏకరూపత
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో వివిధ రకాల నిర్మాణాలు, ఇతర సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ సులభతరంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి అధ్యయనంతో సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పౌర సేవలు, అనుమతులపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్‌లో వివిధ రకాల నిర్మాణాలకు ప్రజలు పలు విభాగాలకు దరఖాస్తులు చేసుకొని ఆయా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఏదైనా నిర్మాణం లేదా గృహాలు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన సేవలకు ఒకే ప్లాట్‌ఫాంపై దరఖాస్తు అందజేస్తే వారికి అవసరమైన సేవలన్నింటికి సింగిల్ విండోలో అనుమతి లభించేలా ఉండాలన్నారు. ఇందుకు రెవెన్యూ, పురపాలక, జల వనరులు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ తదితర విభాగాలు సంయుక్తంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా శాఖల వసూలు చేసే బిల్లుల సైతం ఒకేసారి, ఒకే విండో ద్వారా చెల్లించే విధానం ఉండాలన్నారు. వినియోగదారులు చెల్లించే మొత్తాన్ని ఆయా విభాగాల ఖాతాల్లో జమ అయ్యే విధానాన్ని రూపొందించాలన్నారు. ఈ క్రమంలో ఆస్తులు, వనరుల గుర్తింపునకు లైడార్ సర్వే చేయాలని... మరింత సులభతర విధానాల అధ్యయనానికి నిపుణుల సలహాలు తీసుకోవాలని సీఎం సూచించారు. పౌర సేవలు మెరుగ్గా అందేందుకు గానూ వివిధ శాఖల విభజనలో ఏకరూపత ఉండాలని సీఎం సూచించారు. అనుమతుల ప్రక్రియలో అనవసరమైన జాప్యం చేయకూడదని, ఏ కారణం లేకుండా అనుమతులను నిరాకరించడానికి వీల్లేదన్నారు. ఏదైనా కారణం చేత అనుమతులకు ఆలస్యమైతే అందుకు కారణాలు ఏమిటో దరఖాస్తుదారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి ఏం చర్యలు తీసుకోవాలో కూడా అధికారులే సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 నుంచి రెవెన్యూ సదస్సులు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన వచ్చే నెల 2వ తేదీ నుంచి భూ భారతి చట్టంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆయా మండలాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 2వ తేదీ నుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులకు నిర్దేశిత గడువు పెట్టుకొని భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

### 60 శాతం పరిష్కారం..

ప్రయోగాత్మకంగా నాలుగు మండలాల్లో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టులో వచ్చిన దరఖాస్తులను ఇప్పటికే కొన్నింటిని పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 30 తేదీ నాటికి దాదాపు 60 శాతం భూ సమస్యలను పరిష్కరిస్తామని, భూభారతి చట్టానికి లోబడి పరిష్కరించవలసిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. పరిష్కరించ లేని వాటికి ఎందుకు కారణాలు లిఖితపూర్వకంగా దరఖాస్తుదారులకు తెలియజేస్తామన్నారు. ఎప్పటికీ పరిష్కారం కానివి ఉంటే అసలు పరిష్కార యోగ్యం లేనివి, అక్రమమైనవి ఉంటే, అవి పరిష్కారం కావని చెప్తామన్నారు. భూ సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలనేది భూ భారతి చట్టం లక్ష్యం. క్షేత్ర స్థాయిలో అధికారులు సత్వరం స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండో దశలో 28 మండలాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో కూడా ఈ నెల చివరి నాటికి వీలైనంత వరకు సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

### కోర్టు కేసు తర్వాతే..

సాదాబైనామాలకు సంబంధించిన అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, కోర్టులో స్టే వెకేట్ అయిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అయితే ఆన్ లైన్ లో ఉన్న దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి గత ఏడాదిన్నర కాలంగా రెవెన్యూ విభాగంలో చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ఈ చట్టం వల్ల తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయన్న సంతోషం వారిలో కనిపిస్తుందన్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల మొత్తం రెవెన్యూ సేవలు ప్రజలకు దూరమయ్యాయని విమర్శించారు. మొత్తం వ్యవస్థను ప్రజలకు దగ్గరికి చేసి, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# ఆదాయం లేకపోయినా అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం..

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోయినా.. అప్పులకు మాత్రం క్రమం తప్పకుండా వడ్డీలు చెల్లిస్తూనే ఉన్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన మధిర నియోజకవర్గం ఎర్రుపాలెంలో మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పేడితే.. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆదాయం లేకపోయినా అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు పేర్కొన్నారు. 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.

### అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు..

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులకు ఆర్థిక సాయానికి సంబంధించి ధృవీకరణ పత్రాలను అందజేస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో సిబిల్ స్కోర్ పేరుతో అసత్య ప్రచారం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని యువతకు విజ్ఞప్తి చేశారు.

### ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500 కోట్లు..

రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇదిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఇళ్లు లేని వాళ్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇక వ్యవసాయం, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలపై పన్నుల భారం మోపకుండా కాంగ్రెస్ సర్కార్ సమర్థవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. త్వరలోనే ఇందిర సౌర గిరిజన వికాసం కింద ఆదివాసీ రైతులకు బోర్లు, సోలార్ పవర్‌తో నడిచే పంప్‌సెట్లు, డ్రిప్ పరికరాలను అందజేస్తామని అన్నారు. ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని ప్రారంభించబోతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలిపారు.

## సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

చేయించారు. ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. 2019 మే 24 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా చరిత్రాత్మక తీర్పుల్ని వెలువరించారు. సీజేఐగా ఆరు నెలలు కొనసాగి నవంబరు 23న పదవీవిరమణ చేస్తారు. సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా గవాయ్‌గా పేరు పొందారు.మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబరు 24న జన్మించిన గవాయ్ 1985 మార్చి 16న న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్ 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొంది ఆ హైకోర్టు ప్రధాన ధర్మాసనం ఉన్న ముంబయితోపాటు, నాగ్‌పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో సేవలందించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. గత ఆరేళ్లలో జస్టిస్ గవాయ్ సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని రాజ్యాంగ, పరిపాలన, సివిల్, క్రిమినల్ చట్టాలు, వాణిజ్య వివాదాలు, ఆర్బిట్రేషన్, విద్యుత్తు, విద్య, పర్యావరణానికి సంబంధించిన కేసులను విచారించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఓ శుభవార్త వినిపించింది. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రకటించారు. పంటలు నష్టపోయిన, దెబ్బతిన్న రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు త్వరలోనే పరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ ప్రకటన రైతుల్లో ఆశాభావాన్ని కలిగించినప్పటికీ, పరిహారం మొత్తం, విధానం గురించి ఇంకా స్పష్టమైన వివరాలు వెల్లడి కాలేదు.

## కర్రెగుట్ట ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతి

- వీరిలో 16మంది మహిళలు
- 21రోజులపాటు జరిగి ఆపరేషన్
- మృతి చెందిన మావోయిస్టులపై రూ.1.72 కోట్ల రివార్డు ఉంది
- డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం

**విశ్వంభర, చర్ల:** తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లా ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా జరిగిన ఆపరేషన్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం తెలిపారు. బుధవారం బీజాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆపరేషన్ జరిగిన 21 రోజుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, వీరిలో 16 మంది మహిళా మావోయిస్టులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో మృతి చెందిన మావోయిస్టులపై రూ.1.72 కోట్ల రివార్డు ఉందని పేర్కొన్నారు. 18 మంది జవాన్లు గాయపడినట్లు చెప్పారు. మృతి చెందిన మావోయిస్టుల్లో 20 మందిని గుర్తించామని, ఇంకా 11 మందిని గుర్తించాల్సి ఉందన్నారు. 31 మంది మావోయిస్టుల నుంచి 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి మే 11 వరకు కర్రెగుట్ట ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఈఏడాది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరిగిన ఆపరేషన్‌లో 174 మంది హార్డ్ కోర్ మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.





సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవ కార్య-క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

- విశ్వంభర, ఎల్బీనగర్



తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు) కమిషన్‌కు కొత్తగా నియమితులైన కమిషనర్ల పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి నూతన కమిషనర్లుగా నియమితులైన వారితో ప్రమాణం చేయించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కమి-షనర్‌గా నియమితులైన పీవీ శ్రీనివాస రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి.

- విశ్వంభర, హైదరాబాద్

# ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

## ఉదయం నుంచి రాత్రివరకు పర్యటన



**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషర్ ఏవీ రంగనాథ్ విచారణ చేపట్టారు.బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదులను పరిశీలించారు. కొన్నింటికి అక్కడిక్కడే పరిష్కారం చూపారు.మరికొన్ని ఫిర్యాదుల విషయంలోసంబంధిత అధికారులతో చర్చించారు. మరింత లోతైన విచారణ జరగాలని.. సంబంధిత పత్రాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పొరపాటుకు ఆస్కారం లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాక చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా నుంచి పర్యటన మొదలు పెట్టి రాత్రి 7.30 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాతో పర్యటన ముగించారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కొహెడ గ్రామంలోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ ను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

దాదాపు 17 ఎకరాల విస్తీర్ణంలో 190 వరకు ప్లాట్లతో ఉన్న లేఅవుట్ లోని పార్కులు, రహదారులు కలిపేసి సమ్మిరెడ్డిబాల్ రెడ్డి తప్పుడు ధ్రువపత్రాలతో తమ ప్లాట్లను కబ్జా చేశారంటూ అక్కడి ప్లాట్ యజమానులు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు.ఆక్రమణలను, రహదారులకు అడ్డంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా తొలగించింది. ప్లాట్ యజమానులు ఊపిరి పీల్చుకున్నా రు. మళ్ళీ అక్కడ సమ్మిరెడ్డి బాల రెడ్డి నిర్మాణాలు చేపట్టగా ప్లాట్ యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సమ్మిరెడ్డి వాళ్ళ మీద దాడి చేసి తరిమేశాడు అని ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన చేసి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. రాజాజీ నగర లేఔట్ ప్రకారం రహదారులు, పార్కులను కబ్జాల చేరా నుంచి విడిపిస్తామని. ఆక్రమణలకు పాపాడిన వాళ్ళపై లోతుగా పరిశీలించి వాళ్ళ మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ మాట ఇవ్వడంతో మాటివ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కొహె డ విలేజ్ లోని కొత్త చెరువును కమిషనర్ సందర్శించారు. చెరువులో తమ స్థలాలు మునిగిపోయాయి అనే పిర్యాదుల విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సందర్శించారు. యిక్కడ పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు ఎలా చేపట్టారంటూ సదరు నిర్మాణ సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డాలర్ హిల్స్ కాలనీ కి వెళ్ళే మార్గంలో ఎలాంటి సెట్ బాక్స్ లేకుండా నిర్మిస్తున్న 8 అంతస్తుల భవనాన్ని పరిశీలించారు. తర్వాత గుట్టల బేగంపేటలో రోడ్డు ను ఆక్రమించి నిర్మించిన 5 అంతస్తుల భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ అనుమతులు పరిశీలించి రహదారి ఆక్రమణ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కూకట్పల్లి లోని డైమండ్ హిల్స్ లే ఔట్ ను పరిశీలించారు.కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చినా ఫలితం లేకుండా పోయింది అని ప్లాట్ యజమానులు కమిషనర్ ముందు వాపోయారు. మొత్తం 9 ఎకరాల్లో 70 ప్లాట్లతో లేఔట్ ఉండగా అక్కడ రోడ్స్, పార్కుల ఆనవాళ్లు లేకుండా కబ్జాదారుడు ఆక్రమించేశాడని వాపోయారు. ఇరువైపుల వాళ్లను సమావేశపరిచి సంబంధిత పత్రాలను పరిశీలించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. తర్వాత దుండిగల్ మండలం బౌరంపేట విలేజ్ పరిధిలో జీపీఆర్ లేఔట్ ను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. సర్వే నెంబర్ 345 లో 20 ఎకరాల పరిధిలో 200 ప్లాట్లతో జీ లేఔట్ వేయగా.. యిప్పుడు యాదగిరి అనే వ్యక్తి ఈ భూమి తనదంటూ రోడ్స్ వేయనివ్వడం లేదని ప్లాట్ యజమానులు ఫిర్యాదు మేరకు కమిషనర్ పర్యటించారు. లేఔట్ మేరకు రోడ్స్, పార్కు స్థలాలను స్పష్టంగా చూపించాలని అధికారులను ఆదేశించారు.



కొత్తగూడెంలో జరిగిన వీ3 న్యూస్ ఛానల్ న్యూస్ ప్రజెంటర్ రమ్య శ్రీ, జగదీశ్ వివాహ మహోత్సవానికి వీ3 న్యూస్ ఛానల్, విశ్వం-భర దిన పత్రికల సిఎండి డా. కాచం సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సీనియర్ కరెస్పాండంట ఏలే మహేష్ నేత, గ్రాఫిక్ డిజైనర్ మేడికొండ పరమేష్, ఇరుగు శ్రీధర్, కృష్ణ ఉన్నారు.

- విశ్వంభర, కొత్తగూడెం

### ఆంజనేయ స్వామి దేవాలయంలో

## మధు యాష్కి ప్రత్యేక పూజలు



**విశ్వంభర, వనస్థలిపురం :** సాహెబ్ నగర్ లోని త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ జాతరను పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు , వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ గోపుర కలశ యంత్ర ప్రతిష్టలో ఉప్పల



**విశ్వంభర, ఎల్బీనగర్ :** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆర్య వైశ్య సంఘం రామ చంద్రపురం ఆధ్వర్యంలో జరిగిన రాజ గోపుర కలశ యంత్ర ప్రతిష్ఠ పరమేశ్వరి ఆజ్ఞతో అంగర వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిష్టనిత్యచార్ణలు అంగ హోమాలు నిత్య హోమాలు అన్న సమారాధన మొదలైన కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన పాలంకి కామేశ్వర శర్మ పురోహితులు , ఆలయ అర్చకులు లక్ష్మణ కుమార్ శర్మ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు జయ ప్రకాష్ , దేవాలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణ , సత్యనారాయణ, బచ్చు కృష్ణ , ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నది పుష్కరాల పోస్టర్ విడుదల



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాలు కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశక్యతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్లు నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం మరియు రద్దీ తగ్గుతుందని తెలిపారు. మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# క్యాన్సర్ బాధిత కుటుంబానికి అండగా సీఎం రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** క్యాన్సర్ బారిన పడిన వ్యక్తి చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. సిద్దిపేటకు చెందిన సిరిసిల్ల సాయిచరణ్ (35) అక్యూర్డ్ మైలాయిడ్ లుకేమియా (బ్లడ్ క్యాన్సర్) బారిన పడ్డారు. ఆయనకు భార్య లక్ష్మిప్రసన్న, కుమార్తెలు లక్ష్మి సుసజ్ఞ (6), స్మయ (2 నెలలు), తల్లిదండ్రులు రాము, సునీత ఉన్నారు. ఇంటికి ఆధారమైన సాయిచరణ్ క్యాన్సర్ బారినపడడంతో అతని చికిత్సకు కుటుంబ సభ్యులు సిద్దిపేట మండలం ఎన్సాన్‌పల్లిలోని తమ ఇంటిని విక్రయించారు. అయినప్పటికీ చికిత్సకు అవసరమైనంత డబ్బులు సరిపోకపోవడంతో వారు ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డిని గతంలో కలిసి తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చలించిన ముఖ్యమంత్రి సాయిచరణ్ చికిత్సకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. దాంతో హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో సాయిచరణ్‌కు స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ పూర్తయింది. చికిత్సకు అదనంగా వ్యయమైన మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో ఆ మొత్తాన్ని అధికారులు అందజేశారు. చికిత్స చేయించుకున్న సాయిచరణ్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని సీఎం సాయిచరణ్‌కు సూచించారు.



# ఘనంగా బుద్ధపూర్ణిమ వేడుకలు



**విశ్వంభర, షాబాద్ :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో గ్రామపంచాయితీ వద్ద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధ పౌర్ణమి ఉత్సవాలు నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ స్థాపకులు తొంట బాలకృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చందనవెల్లి గ్రామ సర్పంచ్ కులం ప్రభాకర్ రెడ్డి ,అంబేద్కర్ విగ్రహ స్థాపన ప్రధాన కార్యదర్శి కూతల నరసింహులు, పి మల్లేష్, వడ్ల విష్ణు, మహాత్మా గాంధీ యూత్ అధ్యక్షులు సాయి గౌడ్, గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, కొలను శ్రీకాంత్ రెడ్డి , అప్పలి వెంకటయ్య, కావలి వెంకటయ్యలు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 14వ తేదీన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అంబేద్కర్ వాదులను పూర్తిగా విస్మరించి హరిజన సామాజిక వర్గానికి చెందిన వారి ఒక పేరు కూడా అంబేద్కర్ విగ్రహ స్థాపనలో చెప్పకపోవడం ఎలాంటి పాత్రలేని చేవెళ్ల స్వామి అతని విగ్రహం పెట్టించినట్లు చెప్పడం ఆ ఘనత ఆయనకే దక్కినట్లు ఓ ప్రైవేటు మీడియాలో చెప్పించుకుని అంబేద్కర్ వాదుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహ స్థాపన గ్రామస్తులందరి ఘనత కానీ ఏ ఒక్కరి సొంతం కాదని గ్రామస్తులు హర్షద్వానాల మధ్య చేవెళ్ల స్వామిని ఎండగడుతూ తన ఆవేదన వ్యక్తపరిచారు. ఇకముందు ఇట్లాంటి అవమానకర సంఘటనలు జరగకూడదన్నారు. ఈసందర్భంగా కులం మాధవరెడ్డి, వడ్డే సాయిలు, కావలి వెంకటయ్య, భాను ప్రసాద్‌లను సన్మానించారు.

# రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్!

### దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

**విశ్వంభర, హైదరాబాద్ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ICE)తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఎపికి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ.22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈనెల 16వతేదీన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేష్, రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో లోకేష్ ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఎపి క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఎపి పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. టిడిపి ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న పిపిఎలన్నింటినీ జగన్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దుచేసింది. వైసిపి ప్రభుత్వ అనాలోచిత చర్యలతో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం జీరోస్థాయికి పడిపోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గత ఏడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేష్ రెన్యూ పవర్ చైర్మన్ కు వివరించారు.

## నేటినుంచి సరస్వతి నది పుష్కరాలు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలోని కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరిప్రాణహిత సంగమ ప్రాంతంలో సరస్వతీ పుష్కరాలు గురువారం ప్రారంభం కానున్నాయి. పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పుష్కరాలు ఈనెల 26వ తేదీ వరకూ జరుగనున్నాయి..సరిగ్గా పుష్కరాల వేళ, అడుగంటిన నది.. మళ్లీ ప్రవాహ స్థాయికి చేరుకుంది. దీంతో పుష్కరాల్లో భక్తుల స్నానాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పదన్న భయాందోళనలు దూరమయ్యాయి. గోదావరిప్రాణహిత నదులు సంగమించే చోట అంతర్వాహినిగా ఉందని భక్తులు విశ్వసించే సరస్వతి నదికి ఈనెల 15 నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుష్కరాలు నిర్వహించే కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరిప్రాణహిత సంగమ ప్రాంతంలో గత నెలలోనే నీళ్లు పూర్తిగా అడుగంటాయి.పుష్కరాలకు నెల ముందు నుంచి నీటి సమస్య బాగా పెరుగుతూ వచ్చింది. దీంతో పుష్కరాల నాటికి నీళ్లు మరీ తగ్గి భక్తులు పుణ్య స్నానాలు చేయలేని దుస్థితి ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. ఇదే విషయాన్ని దేవాదాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. దీంతో మంత్రి శ్రీధర్ బాబు స్పందించి, నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయటం తప్ప ప్రత్యామ్నాయం లేదన్న అభిప్రాయం వ్యక్తం కావటంతో, ఆమేరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను అప్పట్లో ఆదేశించారు.ఇలాంటి పరిస్థితిలో ఏం చేయాలన్న విషయంలో ప్రభుత్వం తల పట్టుకున్న తరుణంలో అకాల వానలు ఆదుకున్నాయి. ప్రాణహిత బేసిన్ అయిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఇటీవల అకాల వర్షాలు భారీగా కురిశాయి. దీంతో ఒక్కసారిగా ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగింది. నెల రోజుల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం కాళేశ్వరం దేవాలయం వద్ద నదిలో నీటి మట్టం ఏకంగా సెం.మీ. మేర పెరిగింది. ప్రస్తుతం 3,500 క్యూసెకుల ప్రవాహం కొనసాగుతోంది. నదీ గర్భంలో గరిష్టంగా 30 అడుగుల మేర నీళ్లు ఉండటం విశేషం.

## నేడు దర్శకేంద్రుడు దాసరి నారాయణరావు అవార్డుల ప్రదానోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్ :** ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సంస్థ, తన రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బహుముఖ ప్రజ్ఞాశాలి, కళా ప్రియులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకుడు దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు గౌరవ పురస్కార ప్రదానోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. గురువారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో కార్యక్రమం ప్రారంభం అవుతుందని కార్యక్రమ నిర్వాహకులు ప్రజ్ఞాశాలి నాదమునుల రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళా రంగంలో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు ఈ అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథిగా, ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త, జ్యోతిష్కులు దైవజ్ఞ శర్మ ప్రత్యేక అతిథిగా, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు. అభినందన నాయకత్వంలో కరుణ, కృష్ణల సహకారంతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని వివరించారు.

## సాయి ఐశ్వర్యను అభినందించిన ప్రిన్సిపాల్





**విశ్వంభర, దిల్‌సుఖ్‌నగర్ :** దిల్‌సుఖ్‌నగర్ భాష్యం పాఠశాలలో పదవ తరగతిలో టాప్ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన రామిని సాయి ఐశ్వర్యను పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి రెడ్డి అభినందించారు. సాయి ఐశ్వర్యకు పదవ తరగతిలో 600 మార్కులకు గాను 586మార్కులు సాధించింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాయి ఐశ్వర్యం ఇంటర్‌లోకూడా టాప్ ర్యాంకులో నిలిచి ఉన్నత చదువులు చదవి, ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**విశ్వంభర, చైతన్యపురి :** మే 20న జరిగే దేశవ్యాప్త సారత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు మల్లెపాక వీరయ్య పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రోడ్డు రవాణా ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం చైతన్యపురి డివిజన్లోని దిల్సుఖ్నగర్ కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వర స్మారక కేంద్రం లో జరిగింది. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జే రుద్ర కుమారు మాట్లాడుతూ మే 20వ తారీకు దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రము తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి అని, రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గోపాల్ ,రంజిత్ ,మల్లేష్, రహిమే ఖాన్, ఎండి అమీర్, మెసిన్ కాజా సమావేశంలో పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ఒత్తిడిని జయిద్దాం..



ధర్మార్థ కామ మోక్షానం ఆరోగ్యం మూలం ఉత్తమం.. సమం కాయం శిరో గ్రీవం ధారయన్ అచలం స్థిర సం ప్రేక్ష నాసికాగ్రం స్వం..

సాధారణంగా అందరం శారీరక ఆరోగ్యానికి ఇచ్చినంత ప్రాముఖ్యత మానసిక ఆరోగ్యానికి ఇవ్వం. ఎవరైనా ఫీవర్, దెబ్బ తగిలినప్పుడు లాంటి సమస్య వచ్చినప్పుడు వెంటనే ఆగమేఘాల మీద హాస్పిటల్ కి వెళ్తాం. మరి ఒత్తిడికి గురైనప్పుడు ఎవరైనా వెళ్లారా ....వెళ్ళమండి... ఎందుకంటే ఇది ఒక సమస్యగా మనం భావించం కానీ ఈ మానసిక ఒత్తిడి అనేకానేకరోగాలకు మూలమవుతుంది.అయితే ఒత్తిడి ఉప్పులాంటిదండి ఉప్పు లేకపోతే ఎంత పెద్ద వంట అయినా ముద్దు దిగదు అదే ఆ ఉప్పు ఎక్కువ మొత్తంలో వేశామనుకోండి కషాయం లాగా అయి కూడా ముద్ద దిగదు. అంటే ఎంత మేరకు వేయాలో అంతవరకే వేసుకోవాలి అలాగే ఒత్తిడి కూడా మనలో విజయాన్ని చేరువ చేయడానికి ఉపయోగపడుతుంది. కానీ అదే ఒత్తిడి ఎక్కువైనట్లయితే ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిడి స్ట్రెస్ గా మారి మనని మరణానికి చేరువ చేస్తుంది కాబట్టి అలాంటి స్ట్రెస్ ని అధిగమించటం నేర్చుకోవాలి.శివ సాఫ్ట్వేర్ ఇంజనీర్ రోజు వర్క్ ఫ్రం హోమ్ కానీ ఎడతెగని పని కనీసం లేచి టిఫిన్ చేసే టైం కూడా ఉందని పరిస్థితి ఫ్యామిలీతోటి ఓ అరగంట గడపలేని పరిస్థితి. ఎప్పుడు ప్రాజెక్ట్స్, వాటి మీద డౌట్స్ ఫోన్ కాల్ అటెండ్ కావడం క్లైంట్ మీటింగ్స్ అని ఒక దాని తర్వాత ఒకటి రాత్రి దాదాపు ఒంటిగంట వరకు ఇది పరిస్థితి కొనసాగుతూ ఉంటుంది. కచ్చితంగా ఓ రెండేళ్ల తర్వాత అకస్మాత్తుగా పని చేస్తూనే పడిపోయాడు. అప్పుడు హడావుడిగా హాస్పిటల్ కి తీసుకెళ్లగా కంటిన్యూషన్ వర్క్ చేయడం వల్ల సరిగా శరీరానికి న్యూట్రిషన్, ఆక్సిజన్అందకపోవడం, విపరీతమైన పని ఒత్తిడి వల్ల బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టింది. కొన్ని రోజులుగా తలనొప్పి, కళ్ళు తిరగటం, అలసట, కాలి లో నొప్పి వంటి సమస్యలు వస్తున్నా పెద్దగా పట్టించుకోలేదు. కంటిన్యూగా స్క్రీన్ చూడటం వల్ల ఇబ్బంది కావచ్చు. అనుకొని వదిలిపెట్టారు. కానీ ఆ కొద్దిపాటి నిర్లక్ష్యమే శరీరానికి పెద్ద సమస్యని తీసుకొని వచ్చింది. భార్య పుట్టింటికి వెళ్లి రావట్లేదని ఓ యువకుడు భర్త వేధించడం మరో యువతి ప్రేమ విఫలమైందని మరొకరు వ్యాపారం నష్టం వచ్చిందని ఒక వ్యాపారవేత్త ఉద్యోగం రాలేదని నిరుద్యోగి క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుంటూ 80% దాకా ఈ మానసిక అనారోగ్యం మేనని పలువురు శాస్త్రవేత్తల అధ్యయనం.పొద్దున్నే పిల్లల ను లేపడం దగ్గరనుంచి పనులు లేటవుతాయేమోనని భయం ఆఫీస్‌కు సరైన టైంలో చేరుకోలేకపోతామేనని ఒత్తిడి ఒకవేళ వర్షం కారణంగాను యాక్సిడెంట్ కారణంగానూ ట్రాఫిక్ జాం అయినప్పుడు టైంకి ఆఫీస్ కి వెళ్లలేమునని టెన్షన్ సాయంత్రం పిల్లలు అనుకున్న టైం కి రాలేక పోతే ఆ తల్లి పడే బాధ ఇలా నిత్యజీవితంలో ఇటువంటి సంఘటనలు ఎన్నో ఎన్నెన్నో వీటన్నిటికీ కారణం మన మనసు శరీరం స్పందించే విధానం దీనివల్ల మానసిక ఒత్తిడి పెరిగి ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తుంటారు. కొంతమందిలో కోపంతో గట్టిగా అరుస్తుంటె, కొంతమంది పిల్లల మీద చేయి చేసుకోవడం, కొందరేమో కూల్ గా ఉంటూ ఓపిక పడుతూ వన్ టూ త్రీ లు చెప్పుకుంటూ వారిని వేరే వైపుకు మళ్ళించుకుంటూ కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ ఉంటారు.అమూల్య ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే అమ్మాయి రిజల్ట్స్ లో 989 మార్కులు వచ్చాయి కానీ తాను అనుకున్న రిసల్ట్ రాలేదని నిరాశతో సూసైడ్ అటెండ్ చేసింది కానీ ఐఐటి ఫలితాల్లో 1100 ర్యాంక్ ని తెచ్చుకుంది కానీ ఈ ఫలితాలు వచ్చేలోపు అమ్మాయి ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంది ఇంత సున్నిత విషయం కూడా తట్టుకోలేని స్థితిలో ఇప్పటి పిల్లలు కేవలం మానసిక ఒత్తిడి వల్లనే నిర్ణయాలు క్షణం కూడా ఆలోచించకుండా క్షణికావేశం తోటి తీసుకుంటున్నారు అందుకే ప్రస్తుతం పిల్లలకి చదువు కంటే ముఖ్యంగా నైతిక విలువలు ఒత్తిడిని అధిగమించే మార్గాలను జీవితంలో గెలుపు ఓటముల లను స్వీకరించే సామర్థ్యాన్ని నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇలాంటి శివ, అమూల్యలు ఎంతోమంది ఉన్నారు కేవలం ఒక్క సాఫ్ట్వేర్ ఫీల్డ్ ఏ కాదు చదువే కాదు ప్రస్తుతం ఉన్నటువంటి ప్రతి ఒక్క ఉద్యోగ, వ్యాపారాలు అన్ని కత్తి మీద సాములలా తయారయ్యాయి.ఈ ఉరుకుల పరుగుల జీవితాల్లో పని ఒత్తిడి ఆర్థిక సమస్యలు వ్యక్తిగత ఆరోగ్య బడ్జెట్ సామాన్యుల నుండి మొదలుపెడితే విద్యార్థులు మేధావులు కార్పొరేట్ స్థాయి దిగజాలు సైతం అందరూ కూడా ఈ ఒత్తిడికి దాసోహమే.

భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ మనస్సును ఎవరైతే జయిస్తారో వారికి మనస్సు స్నేహితుడు లాగా ఉంటుంది అదే మనసుని జయించలేక పోతే అదే వారికి శత్రువుల తయారవుతుంది అంటే ఏదైనా సరే యద్భావం తద్భవతి అన్నట్టుగా మన మనసు ఏది అనుకుంటే అదే చేస్తుంది అందుకని మనసును ఎప్పుడూ కూడా కళ్లెం వేసి ఉంచినట్లయితే తద్వారా మనం మన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎవరైనా మనని ఇన్సల్ట్ చేశారు అనుకోండి.. కోపం బాధ ఒకదాని వెంట ఒకటి తన్నుకొని వస్తాయి ఇవి విషం లాంటివి ఒకవేళ మనని పాము కాటేస్తుందనుకోండి పాము విషం ఏమవుతుంది? నెమ్మది నెమ్మదిగా మనలోనికి పాకుతూ శరీరమంతా స్ప్రెడ్ అయి మనని చంపేస్తుంది. ఇవి కూడా అంతే మన శరీరానికి బీపీ షుగర్ లాంటి వెంటనే మనల్ని సైలెంట్ గా చంపేస్తుంటాయి. అందుకే పాము విషం ఒంటినిండా పాకకుండా ఎలాగైతే కట్టు కడతామో అలాగే మనలో కోపం, బాధ చేరకుండా ఫస్ట్ వాటిని మైండ్ తోటి బ్లాక్ చేయాలి.మీరు కొత్త ఫోన్ కొన్నారు.. దాని ప్రొటెక్షన్ కోసం మీరేం చేస్తారు పైన గొరిల్లా గ్లాస్ దానిపైన ఒక కవరు వేసుకొని ఒక వస్తువుని జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయత్నిస్తాం. అలాంటివి మన శరీరం కూడా ఫోన్ లాంటిది దానిపైన ఎటువంటి గాయాలు కలగకుండా ఉండాలంటే మన మానసిక ఆరోగ్యం అనేటటువంటి స్క్రీన్ ని మనం జాగ్రత్తగా వేసుకోవాలి.ఇలా జాగ్రత్త పడకపోతే మన మానసిక ఆరోగ్యం దెబ్బతిని కుంగుబాటు, ఆందోళన, గాబరా, నిరాశ,నిస్పృహ, మతిమరుపు,తలనొప్పి, నీరసం, కడుపునొప్పి,హైపర్ ఎసిడిటీ,ఆస్తమా, అధికంగా బరువు పెరగటం ఇలా ఒకటా రెండా అది తెచ్చే తంటాలు మనందరికీ తెలిసిందే. చివరికి అకాల వృద్ధాప్యం మరణం కూడా మన చెంత చేరుతుంది. ఇలాంటి మనసుకి మానసిక ఒత్తిడి ముదిరితే హిస్టరీయా పేషంట్ గా తయారవుతారు. వారిలో ఎలాంటి లక్షణాలు కనబడతాయంటే బిత్తర చూపులు చూడటం, ఓవర్ ఆక్టివ్ గా ఉండటం, కొంతమంది అయితే సర్వం కోల్పోయినట్టు డిప్రెషన్ లో పడిపోయి ఒక రూమ్ లో తమను తాము బంధించుకుంటారు వాళ్ళ ఆలోచనలు రీలు మారినట్టుగా నిమిషానికి ఒకసారి మారుతూ మూడిష్ గా తయారవుతారు.డిక్షనరీలో లేని పదాలను కూడా పలుకుతూ ఏవేవో వింత శబ్దాలు చేస్తుంటారు, కొంతమంది సౌండ్స్ ని భరించలేరు, కొంతమంది పాత జ్ఞాపకాలతో ఊగిసలాడుతూ వెర్రెక్కినట్టు ఏడుస్తూ ఉంటారు,ఇంతటి డిప్రెషన్ లోకి వెళ్లకుండా ఉండాలంటే.. మన శరీరంలో నిశ్శబ్ద రణ క్షేత్రమైన మెదడుకి శిక్షణ ఇవ్వాలి సుఖదుఃఖాలు సమానమని, ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుందని, దెబ్బకు తగిన మందు వాడాలనీ, మనశ్శాంతి శ్రీరామరక్ష అంటూ తర్ఫీదు నివ్వాలి.

### అయితే మానసిక ఆరోగ్యం మన సొంతం కావాలి అంటే మనమేం చేయాలి..

1. ఉదయాన్నే నిద్ర లేవండి : లేలేత కిరణాలు,పక్షుల కిలకిలలు, చల్లనిపిల్లగాలులు, ఆహా మనల్ని ఉత్తేజితం చేస్తాయి. మనలో ఎనర్జీ లెవెల్స్ ని పెంచుతాయి. ఉదయాన్నే ప్రచండ శక్తి ప్రపంచమంతా వ్యాపిస్తుంది. మనం మేలుకోవడం అంటే పొందటం అని లేకపోతే కోల్పోవడం అని అర్థం.

2. ధ్యానం, వ్యాయామం చేయాలి: ధ్యానం ద్వారా మనలో ఏకాగ్రత పెరుగుతుంది. ధ్యానం మనలో రోగాన్ని తగ్గించక పోవచ్చు కానీ మనలో పాజిటివ్ థింకింగ్ ని పెంచడం ద్వారా, పారా సింపాతిటిక్ నాడి వ్యవస్థ ఉత్తేజితం కావడం ద్వారా దాన్ని తట్టుకునే శక్తిని పెంచుతుంది ఎలా అంటే ఎండార్ఫిన్ రిలీజ్ కావటం వల్ల మనం వ్యాధులను తట్టుకొని ఇమ్యూనిటీ పవర్ ని పెంచుకోవచ్చు. ఓ అరగంట వాకింగ్ తో కూడా శరీరంలో రక్తం సరఫరా మెరుగుపడి శరీరం అంత ఆక్సిజన్ బ్లడ్ సరఫరా కావడం వల్ల మెదడు యాక్టివేట్ గా ఉండటం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది.

3. పౌష్టికాహారం తీసుకోవాలి: న్యూట్రిషన్ మనలో శారీరకదారుఢ్యంతో పాటు మనసుని ఆక్టివ్ గా ఉండేట్లు హార్మోన్స్ రిలీజ్ చేసి మనలో ఒత్తిడిని తగ్గిస్తాయి.రోజు కనీసం రెండు లీటర్ల నీటిని తాగాలి దీనివల్ల శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుంది. కాఫీ టీ బదులుగా నిమ్మరసం, గోరువెచ్చని నీటిలో తేనె తాగడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

4. కుటుంబంతో గడపండి: కాఫీ టైం, డిన్నర్ సమయాలలో కుటుంబంతో సరదాగా మాట్లాడుకుంటూ స్కూల్లో ఆరోజు ఏం చెప్పారు అనే విషయాలు పిల్లలను అడగటం, ఆఫీస్ లో జరిగిన విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటుంటే బాండింగ్ పెరుగుతుంది. అమెరికాలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు వారి వారి పిల్లల చిన్నప్పటి వీడియోస్ చూస్తూ ఉన్నట్లయితే వారిలో స్ట్రెస్ ను తగ్గించే కార్టసాల్ హార్మోన్స్ రిలీజ్ అయి వాళ్ళ ఎనర్జీ బూస్టర్స్ గా మారుతాయి.. నిజమా కాదా ...మీరే ఒకసారి చెక్ చేసుకోండి.

5. మితిమీరిన ఆలోచనలు వదిలిపెట్టండి: వాటికి స్థిరత్వం ఉండదు అధిక ఆలోచనలతోటి మానసిక సంతులత దెబ్బతిని ఏ చిన్న పనినైనా సరిగా చేయలేం. పది రోజుల క్రితం వండిన అన్నమో.... కూరనో ....తినగలమా అలాగే పది రోజుల్లో చెప్పడం జరిగిన ఆలోచనలు కూడా మనని మన మనసులో ఉంచుకున్నట్లయితే మనల్ని వీక్ చేస్తూ ఉంటాయి సాధనమున పనులు సమకూరు ధరలోన అంటారు పెద్దలు కావున చాలా విషయాలను ఎక్కువ ఆలోచించకుండా యుక్తితోటి ఆలోచించి ఏదైనా వర్క్ ని హార్డ్ గా కాకుండా స్మార్ట్ వర్క్ చేసుకుంటూ వెళ్ళినట్లయితే మనం ఒత్తిడిని జయించవచ్చు.

6. మార్పులను స్వీకరించగలగాలి: ఎంత శక్తివంతులైన మార్పును అంగీకరించాలి ఎందుకంటే ఒకసారి ఊహించండి ప్రవహించే నీటిని తాకాలని అనుకుంటే నీరు మనం తాకేలోపే అది ముందుకు వెళ్ళిపోతుంది .ప్రవాహం కాల స్వభావం.

వెళ్లిపోతే మళ్ళీ చేజిక్కించుకోలేం సరైన సమయానికి మార్గం స్వీకరించకపోతే ఈ పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతూ ఉంటాం కొత్త సాంకేతికాలను అధ్యయనాన్ని ఉపయోగించి అప్డేట్ గా ఉంటూ వ్యాపారంలో కానీ చదువులో కానీ ఉద్యోగాల్లో కానీ విజయాన్ని సాధించాలి.

7. సోషల్ మీడియాకి దూరంగా ఉండాలి: సోషల్ మీడియా అవసరమే కానీ వినియోగించుకునే విధానంలోనే మనలో మార్పు రావాలి కేవలం దీనికి రెండు నుంచి మూడు గంటల సమయం మాత్రమే ఇవ్వాలి లేనిచో దానికి మనం బానిసలు అవుతుంది. సోషల్ మీడియాని విజయానికి ఉపయోగించుకోవచ్చు కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఇంస్ట,వాట్సాప్ ఇలా ప్రతి ఒక్కటి కూడా మనలో దిశగా అడుగులు వేయిస్తున్నాయి. బాల్యంలో ఉన్న బెరుకు యవనంలో ఉండదు. యవనంలో ఉన్న చురుకు ప్రౌడ వయస్సులో ఉండదు ప్రౌడ్ వయస్సులో ఉన్న నిషితత్వం ముసలితనం వచ్చాక ఉండదు ప్రతి దశలో మనల్ని సరిచూసుకుంటూ పొరపాటున ఏదైనా తప్పు చేస్తే సరిదిద్దుకుంటూ సరైన దిశలో వెళ్తూ ఉన్నట్లయితే ఒత్తిడి లేని జీవితాన్ని పొందవచ్చు.

8. అవమానాలకు లొంగొద్దు: మనల్ని ఎవరైనా వేలెత్తి చూపిస్తున్నప్పుడు కుంగిపోవద్దు అది సమయం వృధా మన దృష్టి కోణాన్ని మార్చుకొని సరైన పద్ధతిలో ఉపయోగించుకుని వ్యక్తిత్వం మనలో ఉండాలి.

9. స్వీయనిందమానుకోవాలి: మనల్ని మనం నిర్మించుకోకూడదు మనకి సౌకర్యాలు లేవంటే నేను ఏమీ సాధించలేకపోతున్నాను అంటే చిన్నప్పటి నుంచి సుఖం లేదు అంటూ డబ్బు హోదా లేదు అంటూ తోడుగా ఎవరూ లేరు అనుకుంటూ దానికి కారణం నేనే అనుకుంటూ మనల్ని మనం నిందించుకోకూడదు..

10. ఆత్మవిశ్వాసం నిండుగా ఉండాలి.: మన ఆలోచనలు, అంతరంగాల్లో, కష్టాలకు క్రుంగి పోనిచిత్తవృత్తి తో ఉండాలి. అదే మనం మనసుకి ధైర్యం భావోద్వేగ బలం. కలిమిలో కనిపించేది నిజం కాదు లేమిలోనూ కనిపించేది అసలైన ఆత్మవిశ్వాసంతో కూడిన ధైర్యం.. ఒత్తిడిని జయించే ఆయుధం

11. అమ్మ నాన్నలతో, బంధువులతో స్నేహితులతో గడపాలి.. ఇదివరకు ఉమ్మడి కుటుంబం అందరూ కూడా కలిసి ఉండేవారు ఏదైనా సమస్య వస్తే పెద్దవాళ్లతో పంచుకునే వాళ్ళు ఇప్పుడు న్యూక్లియర్ ఫ్యామిలీస్ అవ్వటం వల్ల ఎవరికి వారే యమునా తీరే ఇలా కాకుండా ఒకరి సమస్యలు ఒకరు చెప్పుకుంటూ షేర్ చేసుకున్నట్లయితే మన సమస్యను వాళ్లు తీర్చే విధంగా వారి సమస్యలను మనం తీర్చే విధంగా రిలేషన్ కనుక ఉన్నట్లయితే మానసిక ఒత్తిడి అనేది తగ్గుతుంది ఎప్పుడైనా సరే మనసులో బాధ పంచుకున్న తగ్గుతుంది అందుకని పంచుకునేటటువంటి స్నేహితులు ఒక్కరైనా ఉండాలి.

12. మనకి ఇష్టమైన పని చేయాలి: మనసు బాధగా ఉంది అంటే ఒంటరిగా మనకి ఇష్టమైన పని ... కవిత్వం రాయడము, కథలు రాయటం ,సంగీతం వినటము ,డాన్స్ చేయటం ఇలా ఎవరికి నచ్చిన కొన్ని వాళ్ళు చేయటం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చు. ఒంటరితనం వేరు ఏకాకితనం వేరు . ఒంటరితనంతో మన ప్రశాంతతను మనం తెచ్చుకోవచ్చు.

13. మనతో మనం మాట్లాడుకోవాలి: స్వామి వివేకానంద చెప్పినట్లుగా రోజుకు కాసేపైనా మీతో మీరు మాట్లాడుకోండి లేకపోతే ఒక అద్భుతమైన మనిషిని కలవడం మర్చిపోతారు.. మనతో మనం మాట్లాడుకోవడం వల్ల మనలో ఉన్న బలాలు బలహీనతలను మనం బేరీజు వేసుకుంటూ ఒత్తిడిని జయించుకుంటూ మనకంటూ ఒక గుర్తింపు ఇచ్చే విధంగా మన ప్రయాణం సాగాలి అంటే రోజు కాసేపైనా మనతో మనం కాసేపు మాట్లాడుకోవాలి శాంతి లేక సౌఖ్యం లేదు శాంతంగా ఉంటేనే అన్నీ మన చెంతకి వస్తాయి. ఆకాశాన్ని అందుకోలేమో కానీ శిఖరాన్ని అందుకోవచ్చు.



-డా.ఎస్.సి. హెచ్. కృష్ణజ్యోతి,
పీజీటీ. జువాలజి,
టీజీఎంఎస్ కారేపల్లి, ఖమ్మం జిల్లా
9701429880

## వర్గ - కుల పోరాట సిద్ధాంత కర్త

# "మారోజు వీరన్న"



"ఒక చరిత్ర ఎప్పుడూ మరో చరిత్రను మాయం చేయకూడదు. దాని నుండి పాఠం నేర్చుకోవాలి లేదా గుణపాఠం నేర్చుకోవాలి. సూర్యున్ని మబ్బులు కమ్మేసి అలాగే వెలుగును మింగేయాలనుకోవడం ఎంత అవివేకమో, చరిత్ర మీద మట్టి కప్పి సమాధి చేయాలనుకోవడం కూడా అంతే అవివేకం.

నేడు జరుగుతున్న అన్నిరకాల అస్తిత్వ పోరాటాలు ఒకేసారి అగ్ని పర్వతం నుండి పెల్లుబికిన లావా లాంటివి కావు. సముద్రం నుండి మాటిమాటికి ఎగిసిపడే కెరటాల్లాంటివి అంతకన్నా కావు. ప్రతీ ఉద్యమానికి ఒక సిద్ధాంతం ఉంటుంది. ఒక గమ్యం ఉంటుంది, చివరకు అది సమాజానికి, అంతిమంగా దేశానికి చేసే మేలు ఎంతో ఉంది. దానిలోనే అభివృద్ధి ఉంది. పోరాటం, ఉద్యమం, విప్లవం, పేర్లేవైనా కావచ్చు. అవి విజయవంతం కావడానికి ఒక పోరాట యోధుడు ఒక సిద్ధాంతకర్త. ఒక విప్లవమూర్తి అవసరం. ఆ అవసరమే స్వాతంత్ర్య పోరాటానికి భగత్ సింగ్ ను, అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ ను, పెట్టుబడిదారి వర్గం నుండి విముక్తి కోసం కారల్ మార్క్స్ ను అందించాయి. ఇవి ఎవరు కాదన్నా చరిత్ర చెప్పే సత్యం.

భారతదేశం ఎక్కడా లేని కులవ్యవస్థను సృష్టించుకొని అగ్ర, నిమ్న ,శూద్ర , అతి శూద్ర వర్ణాలుగా విభజించుకొని ఒక చట్రంలో బిగించుకుపోయింది. అంబేద్కర్ రచనల్ని సమగ్రంగా చదివి ఆ చట్రాన్ని బద్దలుకొట్టి "ఓ విప్లవ ఎర్రజెండా పార్టీల్లారా! ఇండియాలో కేవలం వర్గపోరాటం చేస్తే సరిపోదు. వర్గ-కుల ఉమ్మడి పోరాటాలు చేయాలి. దానికి అంబేద్కరిజంతో తప్ప మరో సిద్ధాంతంతో భారతదేశంలో విప్లవం విజయవంతం కాదు" అని తెలుగు రాష్ట్రాల ఎర్ర పార్టీలలో చర్చ లేవదీసిన విప్లవవీరుడు "మారోజు వీరన్న".

దళితవాడలలో సహపంక్తి భోజనాలు పెట్టించి, స్వయంగా కులాంతర వివాహాలు జరిపించి, తాను చేసుకుని, కులనిర్మూలనకు కృషిచేశాడు. వీరన్న తల్లి దండ్రులది (సూరమ్మ రామలింగం కూడా కులాంతర వివాహమే అన్న విషయం గమనార్హం. కులం పుట్టుక, మనుధర్మశాస్త్ర వివరణలతో వారం రోజుల పాటు కర్విరాల కొత్తగూడెంలో శిక్షణా తరగతులు, సదస్సులు నిర్వహించారు. కులసంఘాలు విరివిగా పుట్టుకొస్తున్నవి. ఎవరి కులం పేరుతో వారు పెద్ద ఎత్తున ర్యాలీలు తీస్తున్నారు. ఉద్యోగ సంఘాలు పెడుతున్నారు. విద్యార్థి సంఘాలు పెడుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున చైతన్యం ఎక్కడి నుండి వచ్చింది. ఇవన్నీ ఎలా జరుగుతున్న అని ప్రశ్నలు వేసుకుటుంటే వచ్చే సమాధానమే "మారోజు వీరన్న".

ఆత్మగౌరవ నినాదంతో మేం మాదిగలము అని 'గూటం' అందుకొని మాదిగ దండోరా వేయటంలో వీరన్న ప్రోత్సాహం, సహకారం ఎంతైనా ఉంది. మా "తండాలో మారాజ్యం" అన్న సంగారాభేరిలకు వీరన్న అనే ఒక ధైర్యం ఉంది. చాకిరేవు దెబ్బ, మోకుదెబ్బ, గొల్లకుర్మ, డోల్ దెబ్బ, ఎరుకలి కుర్రు, తంబూరా కిన్నెర మోత, తుడుం దెబ్బ మొదలగు ఎన్నో కులసంఘాల పుట్టుకకు కర్త కర్మ క్రియ వీరన్నే అనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు.

కారంచేడు, చుండూరు, కంచికర్ల , పదిరికుప్పం , నీరుకొండ దమనకాండలకు వ్యతిరేకంగా పోరాడి కమ్మదొరలకు ముచ్చెమటలు పట్టే విధంగా దళితులకు అండగా నిలబడి బహిరంగ సభలు పెట్టిన మొనగాడు మారోజు.

క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలన్నింటిని ఏకతాటి పైకి తెచ్చి హైకోర్టులో పిటిషన్ వేసి కోట్ల రూ॥ ఆశచూపినా లొంగకుండా నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం నుండి దిగిపోవాల్సి వచ్చేలా చేసిన పోరాట యోధుడు, విద్యార్థి నాయకుడు వీరన్న.

దురదృష్టవశాత్తు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలు కూడా వీరన్న గురించి, వర్ధంతి గురించి మాట్లాడకపోవడం విచారకరం.

గద్దర్ పై కాల్పులు జరిపినపుడు రాత్రికి రాత్రే భాగ్య నగరంలో "ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు" అని పోస్టర్లు అంటించి ప్రజాయుద్ధనౌక అని మొదటి సారి గద్దరు ను కీర్తించింది వీరన్నే అనే సంగతి ఎంతమందికి తెలుసు. చివరకు తన ఉద్యమాన్ని సాయుధంగా మార్చి వర్గకుల ఉమ్మడి పోరాటాలు విజయవంతం చేసే క్రమంలో 1999 మే 16న చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పోలీస్ బూటకపు ఎన్ కౌంటర్లో వీరమరణంపొందాడు. వీరుడు మరణిస్తే వీరుని ఆశయం చావదు. అందుకే రిజర్వేషన్ పోరాటాలు, కులనిర్మూలనా పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలు కొనసాగుతున్నాయి. వీరన్న పేరే ఒక చరిత్ర, అలాంటి చరిత్ర మీద మట్టికప్పాలని చూస్తే వారందరూ మట్టిలో కలిసిపోవాల్సిందే. దురదృష్టం ఏమిటంటే వీరన్న వల్ల రాజకీయం నేర్చుకున్నవాళ్ళు వీరన్నతో కలిసి తిరిగిన సమకాలికులు ఇప్పుడు ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న కొంతమంది నాయకులు వీరన్న వర్ధంతిని మరచిపోవడం బాధాకరం.

అంబేద్కర్ కోరుకున్న చిన్న రాష్ట్రాల ఏర్పాటు నినాదంతో కేసీఆర్ కంటే ముందే 1997లో సూర్యాపేటలో జయ శంకర్ సార్ తో ,కలిసి వీరన్న ప్రత్యేక తెలంగాణ కోసం పెట్టిన మలిదశ తెలంగాణ ఉద్యమ భేరి "తెలంగాణ మహాసభ" ఉద్యమమే మలిదశ తెలంగాణా ఉద్యమ ప్రారంభమని అప్పుడు పాల్గొన్న హరగోపాల్, కంచ ఐలయ్య, ప్రొ॥ కేశవరావ్ జాదవ్, పాశం యాదగిరి, గోరటి వెంకన్నలే సాక్ష్యం. సాయుధ అనే పదంను మినహాయిస్తే తెలుగురాష్ట్రాలలో అంబేద్కర్ కు నిజమైన వారసుడు వీరన్నే అనడం సత్య దూరం కానే కాదు. వర్ధంతి రోజైనా వీరన్న చరిత్రను. గుర్తుచేసుకోవడమనేది "వీరన్నకు అర్పించే నిజమైన నివాళి"



- డా.మెంతబోయిన సైదులు
ఫోన్ : 9010910956

## గ్రామదేవతల ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో నిర్వహించిన శ్రీ మారెమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం, శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ కోటమైసమ్మ, శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన షాప్ ప్రారంభోత్సవం

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో నీల ఐలయ్య నూతనంగా ఏర్పాటు చేసిన రైతన్న ట్రేడర్స్ షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మూడు నెలలు గడిచినా ముందుకు సాగని పనులు




**విశ్వంభర, హైదరాబాద్:** జల మండలి, జిహెచ్ఎంసి సమన్వయ లోపంతో మూడు నెలలు గడిచిన ముందుకు సాగని రోడ్డు పనులు. హైదరాబాద్ అంబర్‌పేట నియోజకవర్గం కాచిగూడ లింగంపల్లి ప్రధాన దారిలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల 15వ తారీఖున రోడ్డు పనుల శంకుస్థాపన జరిగింది. నేటికీ మూడు నెలలు గడిచింది. రోడ్డు పనులకు తవ్వకాలు జరిపి రోడ్డు వేయకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా మారింది. స్థానికంగా ఉండే వ్యాపారస్తులకు బోనీ లేదంటున్నారు కొందరు వ్యాపారులు. ఆ వీధిలో శివ పార్వతి గణపతి, రాఘవేంద్ర స్వామి, వెంకటేశ్వర ఆలయాలు ఉన్నవి. ఆలయానికి వచ్చే భక్తులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరిత గతిన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని స్థానికుల సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా బండ మధుకర్ రెడ్డి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మండల బీజేపీ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి నూతన ఉత్తేజం తీసుకు వస్తామని అలాగే మునుముందు జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతీ గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. నూతన మండల కమిటీ సభ్యులు వరుసగా అధ్యక్షుడుగా బండ మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నలుగురు కంభంపాటి శివరంజన్, వనం సద్గుణ, బట్టె రమేష్, గజ్జెల రాము, ప్రధాన కార్యదర్శులుగా ఇద్దరు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివ కుమార్, కార్యదర్శులుగా నలుగురు గన్నెబోయిన మధు, బందెల సంజీవ, బాతుక నరేష్, రేపాక లింగస్వామి, కోశాధికారిగా గురుకు జ్యోతి & 27 మంది సభ్యులుగా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, హైదరాబాద్:** అంబర్పేట నియోజకవర్గం కాచిగూడ డివిజన్లో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ కనే ఉమా రమేష్ యాదవ్. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అధికారులతో కలిసి పాదయాత్ర ద్వారా వీధి వీధి తిరిగి సమస్యలను నేరుగా అధికారులతో చర్చించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు సైతం జారీ చేశారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో అధికారులు భారాసా, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొహెడ గ్రామంలోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ పరిశీలన

**గాయపడిన వారికి పరామర్శ, బాధితులకు భరోసా**
**ఆక్రమణలకు పాల్పడిన, దాడి చేసిన వాళ్ళపై క్రిమినల్ చర్యలు : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**



**విశ్వంభర, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కొహెడ గ్రామంలోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 17 ఎకరాల విస్తీర్ణంలో 190 వరకు ప్లాట్లతో ఉన్న లేఅవుట్ లోని పార్కులు, రహదారులు కలిపేసి సమ్మిరెడ్డిబాల్ రెడ్డి తప్పుడు ధ్రువపత్రాలతో తమ ప్లాట్లను కబ్జా చేశారంటూ అక్కడి ప్లాట్ యజమానులు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. ఆక్రమణలను, రహదారులకు అడ్డంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా తొలగించింది. ప్లాట్ యజమానులు ఊపిరి పీల్చుకున్నా రు. మళ్ళీ అక్కడ సమ్మిరెడ్డి బాల రెడ్డి నిర్మాణాలు చేపట్టగా ప్లాట్ యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సమ్మిరెడ్డి వాళ్ళ మీద దాడి చేసి తరిమేశాడు అని ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన చేసి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. రాజాజీ నగర లేఔట్ ప్రకారం రహదారులు, పార్కులను కబ్జాల చేరా నుంచి విడిపిస్తామని. ఆక్రమణలకు పాల్పడిన వాళ్ళపై లోతుగా పరిశీలించి వాళ్ళ మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు మాట ఇవ్వడంతో మాటివ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కొహె డ విలేజ్ లోని కొత్త చెరువును కమిషనర్ సందర్శించారు. చెరువులో తమ స్థలాలు మునిగిపోయాయి అనే పిర్యాదుల విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమ్మిరెడ్డి బాల్ రెడ్డి తనపై దాడి చేయగా నెత్తిమీద గాయం అయ్యిందని.. 12 కుట్లు పడ్డాయని కమిషనర్ కు బాధితుడు మొరపెట్టుకున్నాడు. కబ్జాలు తొలగించి రహదారులు, పార్కులు రక్షిస్తామని.. ఆక్రమణలకు పాల్పడిన సమ్మిరెడ్డి బాలరెడ్డి పై కేసులు పెడతామని బాధితులకు భరోసా ఇచ్చిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ .

## కల్లుగీత కార్మికులకి కాటమయ్య రక్షణ కవచం

**విశ్వంభర, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కళ్ళుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్ళు గీత కార్మికులకు ఇచ్చిన హామీల ప్రకారంగా తాటి చెట్టు ఎక్కే ప్రతి వ్యక్తికి కిట్ ఇస్తాం అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా గీత కార్మికులకు రక్షణ కవచం ఇస్తున్నామని ఇట్టి సదా అవకాశాన్ని ప్రతి కళ్ళుగీత కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలి , ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు .ఇంకా ఎంతోమంది గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కి దురదృష్టవశాత్తు కింద పడి మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయని, వికలాంగులైన వారు కొంతమంది అయితే శాశ్వతంగా మంచాలకే పరిమితమై కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు వెళ్లదీస్తున్న గీత కార్మికులు మరికొందరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గీత కార్మికుల రక్షణగా కాటమయ్య రక్షక కవచం తయారు చేయబడిందని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గుర్తు చేశారు .అంతేకాకుండా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది అని కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. గీత కార్మికులు వృత్తిలో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ భవిష్యత్తులో పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు జిల్లా ఎక్సైజ్ సూపరెంటెండెంట్ అధికారి కిరణ్, మహబూబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి , మరియు ఇంకా కొంతమంది ఎక్సైజ్ శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .



## మంచినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామం(పాటిమీద తాండ) ప్రజల త్రాగునీటి అభ్యర్థన మేరకు సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలోసుమారు రెండు లక్షల 80 వేల విలువగల ఫిల్టర్ వాటర్ ప్లాంట్ సురభి నవీన్ కుమార్ , సొంత నిధులతో సురభి ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను , నెలకొల్పి ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ , చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు పాటి మీది తండా ప్రజలు సురభి నవీన్ కుమార్ ను శాలువాలతో సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా సురభి ఫౌండేషన్ ద్వారా నెరవేరుస్తానని అన్నారు వారితో పాటు మేట్ పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, ఎంపిటిసి బోగ గంగాధర్,మాజీ సర్పంచ్ ఇల్లెందుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్,ఉప సర్పంచ్ మంక్తు నాయక్, VDC చైర్మన్ బానవత్ దర్శి నాయక్, VDC వైస్ చైర్మన్ గణేష్ నాయక్, బూత్ అధ్యక్షులు హ్యాపావత్ రాజు,బానవత్ దేశాయి,రవి, సురేష్ రెడ్డి,మహేష్, ప్రకాష్, లక్ష్మణ్, రవి లాల్, సాయి రెడ్డి,ప్రజలు,బీజేపీ,BJYMf పదాదికారులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల పదాధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా టెక్స్ట్ బుక్స్ గోదాంను సందర్శించిన ఆర్‌జేడి



విశ్వంభర, కేసముద్రం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ లోని టెక్స్ట్ బుక్ గోదాంను ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా మేనేజర్‌కు పలు అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. డీఈవో డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మే 20 నుంచి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు జిల్లా పాయింట్ నుంచి టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. మహబూబాద్ జిల్లా టెక్స్ట్ బుక్స్ మేనేజర్ చీకటి వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు మన జిల్లాకు రావలసిన 319660 పుస్తకాలలో 221880 లు వచ్చాయి ఇంకా 97780 పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టెక్స్ట్ బుక్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబానికి మూడు లక్షల అందుచేత



విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత ఐదు రోజుల క్రితం ఘట్కేసర్ లో నివాసముంటున్న వీర జవాన్ ములుగు నక్సలైట్లు పెట్టిన మందు పాత్ర పేలి మరణించిన తిక్క సందీప్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పరామర్శించి, ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జవాన్ మరణం చాలా బాధాకరమని, జవాన్ కుటుంబానికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని,వారికి ఏఆపద వచ్చినా సహాయం చేయడానికి ముందు ఉంటానన్నారు. ఎమ్మెల్యే వెంట ఘట్కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభంతో పొంచివున్న ప్రమాదం



విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ నుంచి ఘనపూర్ కు వెళ్లే రహదారిలో వాహనదారులకు ఈ కరెంటు స్తంభం ఇబ్బందికరంగా మారింది నిర్లక్ష్యంగా వాహనదారులు స్తంభానికి ఢీ కొట్టిన ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వాహనదారులు స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు స్తంభాన్ని పక్కకు జరపాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## సేవాలాల్ సేన మానుకోట మండలాధ్యక్షుడిగా డాక్టర్ బోడ రమేష్ నాయక్ నియామకం



విశ్వంభర, మానుకోట : నేడు మానుకోట సేవా లాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్. ఈ సందర్భంగా నందులాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని సేవాలాల్ సేన నూతన మండల కమిటీ నియామకం చేశామని అంతే కాకుండా బోడ రమేశ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.ఇందులో భాగంగా మానుకోట మండల అధ్యక్షులు గా ఎన్నికైన బోడ రమేష్ వేమునూరు గ్రామ శివారు పెద్ద లింగయ్య తండావాసి.ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పక నెరవేరు స్తానని, ఎప్పటికీ ప్రజలలో ఉండి ప్రజా సమస్యల కోసం పోరాడుతానని నా ఎన్నికకు కరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డ్స్, ఇన్సూరెన్స్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే



విశ్వంభర, హనుమకొండ : హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్ వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ల ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్, ప్రమాదభీమా 3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

## ఆలయ అభివృద్ధికి సోయం వీరభద్రం విరాళం



విశ్వంభర, అశ్వరావుపేట :అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పాత జిన్నెల గూడెం గ్రామంలో బుధవారం గ్రామంలో శ్రీనాభి శిల (బోడ్రాయి) గ్రామదేవత ముత్యాలమ్మ పోతురాజు, శ్రీ అభయాంజనేయస్వామి వారి ధ్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు అయ్యిన అశ్వరావు పేట నియోజకవర్గ BRS పార్టీ నాయకులు సోయం వీరభద్రం వారికి ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు సోయం వీరభద్రం గారికి ఘనా స్వాగతం పలికి ఆహ్వానించారు. తరువాత గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని ఆలయ అభివృద్ధికి తన వంతు 10,116/-, రూ. ఆలయ కమిటీ సభ్యులకు అందిం చారు. ఈ కార్యక్రమంలో మిడియం ఎల్లయ్య, సోయం నరసింహారావు, కీసరి బాబూరావు, మిడియం గోపాల్‌రావు,పోడియం రాజు,మిడియం బాలకృష్ణ,సోయం సురేష్,సోయం రాము, మిడియం బాబూరావు మిడియం రాము, ఎలికే శ్రీను, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మందు బాబులకు రూ.10వేల జరిమానా

విశ్వంభర, సిద్దిపేట :
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో పాటు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా 6మంది మద్యం తాగి పట్టుబడినట్టు చెప్పారు. వారిని స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా బుధవారం రూ.10వేల జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపొద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతీరోజు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి

### గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



విశ్వంభర, మహబూబాబాద్ : గుణా త్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను.కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్‌కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించలేకపోతున్నారని తెలిపారు.దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష, గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని,తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతుల్లో అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ACG శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి



విశ్వంభర, హైదరాబాద్ : మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక నిరసన కార్యక్రమం పై రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక దాడిని ఖండిస్తూ బుధవారం హైదరాబాదు బాగ్ లింగం పల్లిలో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక నిర్వాహకులు ఐద్వా మల్లు లక్ష్మి, ఆశాలత, అరుణ, జ్యోతి, ప్రగతిశీల మహిళా సంఘం స్వరూప, చైతన్య మహిళా సంఘం జయ సావిత్రి, శ్రీదేవి, పి ఓ డబ్ల్యు సంధ్య, ఝాన్సీ మాట్లాడుతూ .. 72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. 109 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ పోటీలను ఈ నెల 31వ తేదీ వరకు జరిపేందుకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. స్త్రీల అందాన్ని శారీరక కొలతలు, అంగాంగ ప్రదర్శనల స్థాయికి దిగజారుస్తున్న ఈ మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా మహిళా,యువజన,విద్యార్థి సంఘాలంతా కలిసి తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాం. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని మార్కెట్ సరుకుగా మారుస్తున్నాయి. దిగజారిన ఈ మార్కెట్ సంస్కృతి మన స్త్రీల మానమర్యాదలను ఏ మాత్రం పెంచబోవని ప్రజాసంఘాలుగా మేం భావిస్తు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, చేనేత పరిశ్రమకు చేయూత ఇచ్చేందుకు, పర్యాటక రంగం అభివృద్ధికి ఈ మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.కానీ ఈ పోటీల నిర్వహణ వెనుకున్న అసలు ఉద్దేశ్యం కాస్మోటిక్ కంపెనీల వ్యాపార ప్రయోజనమే అన్నారు. ఈ వేదిక ద్వారా కొంతకాలంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీన మిస్ వరల్డ్ అందాలు పోటీలు జరుపుతున్న గచ్చిబౌలి స్టేడియం దగ్గర ప్రజాసంఘాలు నిర్వహించిన నిరసన ప్రదర్శనపై పోలీసులు అప్రజాస్వా మికంగా దాడి చేశారు పేర్కొన్నారు. మహిళా నాయకులు,కార్యకర్తలను అభ్యంతరకరంగా లాగుతూ పోలీసు వ్యానుల్లోకి తోసివేశారు.అరెస్టు చేసిన ఉద్యమకారులను మిస్ వరల్డ్ అందాల పోటీల వేదికకు చాలా దూరంగా ఉన్న నార్సింగి, మొయినాబాద్, రాజేంద్రనగర్, గచ్చిబౌలి స్టేడియం పోలీస్ స్టేషన్‌లకు తరలించారని తెలిపారు.మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి! నిరసన తెలిపిన ఐక్యవేదిక నాయకులు, కార్యకర్త ల అక్రమ అరెస్టును ఖండించారు.ఈ కార్యక్రమంలో అనసూయ హేమలత ఏఐఎంఎస్ఎస్ ఏఐడివై ఓపివై ఎల్ నుండి తేజ రవి కృష్ణ గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ జానీ భాష భారతి పిఓడబ్ల్యూ రచయిత బండారువిజయ మందారపు హైమావతి తెలంగాణ ప్రజాఫ్రంట్ రాంబాబు కృష్ణ రవిపాల్గొన్నారు

## 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మద్దతు



విశ్వంభర, హైదరాబాద్ : కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారన తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల ను రద్దు చేయాలని అదే సందర్భంలో కార్మిక హక్కుల ను కలిగిస్తున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను సర్వ నాశనం చేసి ఆదాని, అంబానీల వంటి బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేయడానికి పై వర్గాల హక్కులను, చట్టాలను పూర్తిగా తొలగించే చర్యలను గత అనేక సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతున్న వారికి చీమకుట్టి నట్టునైనా లేదు.గనుక మరోసారి ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతం లో రైతు,కూలీలలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పాలకొండలో పోస్టర్ను విడుదల చేశారు.కార్మికుల హక్కులను కాపాడు వరకు జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల వారు కావాలని అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు.గోడ పత్రికను విడుదల చేసిన వారిలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిల్లి అప్పలనాయుదు,కిమిడి రామ్మూర్తి నాయుడు కౌల రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు,వావిలపల్లి రమణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు,రౌతు సోంబాబు గుడివాడ నీటి సంఘం అధ్యక్షుడు, ఎద్దుబోయిన సింహాద్రి,వైకుంఠ రావు నీటి సంఘం డైరెక్టర్,ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలి

### ఆప్ జాతీయ నాయకులూ, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే ..



విశ్వంభర, బషీర్ బాగ్: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలని,ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆప్ జాతీయ నాయకులూ తెలంగాణ రాష్ట్ర బాద్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే సూచించారు. ఢిల్లీ ఆప్ కేంద్ర కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు -అనుసరించవలసిన వ్యూహాలు, పార్టీ బలోపితం పై ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి,మహమ్మద్ సోహైల్ లాతో దిలీప్ పాండే చర్చించారు. ఈ తెలంగాణాలోని అన్ని జిల్లాలలో ఆప్ శాఖలు బలంగా ఉన్నాయని, ఈసారి జెడ్.పి.టి.సి స్థానాలతోపాటు ఏం.పి.టి.సి,గ్రామాల్లో సర్పంచ్,వార్డ్ మెంబెర్ పదువుల కు పోటీ చేయాలనీ దిలీప్ పాండే కోరారు.దేశానికి ప్రమాదకరంగా మరీనా బీజేపీను తెలంగాణ లో చిత్తు చేయాలనీ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత దేశ ప్రజలు ఇచ్చిన హామీలను ప్రచారం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చెప్పారు. తెలంగాణాలో ఆప్ కు కొంత పట్టు ఉన్న దానిని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీచేస్తామన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందించిందని, స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ నెల మే 31 న ఆప్ యాక్టీవ్ వాలంటీర్లు రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆప్ శ్రేణులు హాజరు అవుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెకు గిరిజన సంఘం వాల్ పోస్టర్ ఆవిష్కరణ




విశ్వంభర, హైదరాబాద్ :కార్మిక, రైతు, సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్ నాయక్, కిషన్ నాయక్‌లు బుధవారం,హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్కే హాల్లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి లేబర్ కోడ్‌ల పేరుతో కార్మిక హక్కులను కాలరాయడమే కాకుండా దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తుందని ఆరోపించారు. దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తుంటే ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడు లు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు హత్యలకు పాల్పడుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక,రైతు, సామాజిక, ప్రజా సంఘాలు ఐక్యంగా మే 20 వ తేదీన సార్వత్రిక సమ్మెను చేపట్టాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సమ్మెలో రాజకీయాల కు అతీతంగా ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## 28న వనపర్తిలో "జనభేరి" బహిరంగ సభ



విశ్వంభర, బషీర్ బాగ్: వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జనభేరి" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని కి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారు లు జంగిరెడ్డి జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, దేవర శివ,అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్,నరసింహ యాదవ్, మట్టపల్లి అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి విద్యారణ్య పూరిలో భూ పరిశీలన

### 200 కోట్లతో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతాం - ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



విశ్వంభర, పరిగి : పరిగి మున్సిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపురిలో బుధవారం ఎమ్మెల్యే టి, రామ్మోహన్ రెడ్డి TGWIDC MD గణపతి రెడ్డితో కలిసి 200 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాలు, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ స్కూలు నిర్మాణం పూర్తి చేసి విద్యాసంవత్సరం ప్రారంభించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని. ఇప్పటికే పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలని ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రెటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజక వర్గానికి సంబంధించి తుంకలగడ్డ విద్యారణ్యపూరిగా పేరుగాంచి అన్ని రకాల పాఠశాలలు కళాశాలలు ఉన్నటువంటి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, ఎమ్మార్వో ఆనంద్ రావు, వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ నాయకులు అనేం ఆంజనేయులు,చిన్న నరసింహులు,ఘనముని శ్రీనివాస్,సర్వర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఏసీబీ సోదాలు




విశ్వంభర, బిచ్కుంద: బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు.ఈ ఘటన అటు పోలీసుల్లో,ఇటు వ్యాపారుల్లో కలకలం రేపింది.ఉద యం స్టేషన్‌కు చేరుకున్న ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను పోలీసులుపట్టుకోగా,వాటిని వది లేందు కు డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణతో ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు.పక్కనే ఉన్న సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ విఠల్ రెడ్డి,సీఐ జగడం నరేశ్ ఉండగా,పీఎస్‌లో ఎస్సై ఉన్నారు.సోదాలు కొనసాగుతున్నాయి.కామా రెడ్డి జిల్లాలో ఏసీబీ సోదాలు సంచలనం, ఇక్కడ పోలీసు అధికారులపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు చాలా ఎదుర్కొంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు.ముఖ్యంగా ఇక్కడి అధికారులు అక్కడినుండి ఉన్నతాధికారులు అవినీతి ఆరోపణలు రావడంతో వారిని వేరే జిల్లాకు బదిలీచేస్తే మళ్లీ అక్కడే పోస్టింగ్ తీసుకొని రాజకీయ పలుకుబడితో పోస్టింగ్ నిర్వహి స్తున్నట్లు మండల ప్రజలు పోలీసులపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది అక్కడ ఓఅధికారి నాలుగు సార్లు విధుల నుండి అప్పటి అధికారులు వేరే చోటకి బదిలీ చేస్తే రాజకీయ పలుకుబడితో మళ్లీ అక్కడికే పోస్టింగ్ తెచ్చుకోవ డం జిల్లాలో చర్చనీయంసగా మారింది. సర్కిల్ పరిధిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి .సామాన్యులను ముక్కు పిండి వసూల్ చేస్తున్న చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎప్పుడూ బిచ్కుంద పీఎస్ మరో సారి వార్తల్లోకి ఎక్కింది. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారి నుంచి ముడుపులు తీసుకుంటన్నారని మూడేళ్ల క్రితం ఇదే పీఎస్ లో పని చేస్తున్నముగ్గురు కానిస్టేబుళ్లను అప్పటి ఎస్పీశ్వేతారెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# వరుస దొంగతనాల ముఠా అరెస్ట్

- 29 తులాల బంగారం, 47 తులాల వెండి, 4 లక్షలు నగదు, బైక్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డీఎస్పీ సత్త్యయ్య గౌడ్



విశ్వంభర, సంగారెడ్డి : సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా పగలు, రాత్రి దొంగతనాలు నివారించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీపరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం సంగారెడ్డి డియస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, బుధవారం ఉదయం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ AP 23 TA 0092 గల దానిలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెల్లుతుండగా ఆటొను ఆపే క్రమంలో నలుగురు వ్యక్తులు ఆటొ దిగి పారిపోతుంటే వారిని పోలీసు వారు వెంబడించి పట్టుకొని విచారించగా రాజంపేట గ్రామానికి చెందిన మార్ల యాదగిరి వ: 44 స,,లు, మైనర్ బాలుడు వయసు:17 18 మార్ల అనిత భర్త యాదగిరి, వయస్సు 42 సం,,లు, రాజంపేట్, సంగారెడ్డి తలారి లక్ష్మి, వయస్సు 34 ముస్లాపూర్ గ్రామం, సంగారెడ్డి జిల్లాకి చెందిన వారిగా గుర్తించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డి.ఎస్.పి బుధవారం మధ్యాహ్నం పత్రికా సమావేశం నిర్వహించి ఒకే కుటుంబానికి చెందిన నిందితులు జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని పగలు రెక్కి నిర్వహించి, తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని, రాత్రి దొంగతనాలకు పాల్పడుతూ నలుగురు నిందితులు కలిసి జిల్లాలో హత్నూర, సంగారెడ్డి టౌన్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం 6 దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్ పేట్ సైబరాబాద్ నర్సాపూర్ లలో నిందితుడు మార్ల యాదగిరి 35 దొంగతనాలు, మార్ల యాదగిరి మరియు మైనర్ నేరస్తుడు కలిసి 12 దొంగతనాలు మొత్తం 53 దొంగతనాలు చేసినట్లు నేరాన్ని అంగీకరించారు. పై నిందితుల వద్ద నుండి 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, ఒక స్ప్లెండర్ బైక్ నెంబర్ TG 15 4822 స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. ఈ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సంగారెడ్డి రూరల్ సి.ఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ రవీందర్ క్రైమ్ సిబ్బంది షాకిర్ నాగరాజు, రాజు, నర్సింలు లను డియస్పీ అభినందించారు.

## మానవత్వం చాటుకున్న ఏఆర్ కానిస్టేబుల్




**విశ్వంభర, సిద్దిపేట :** అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడికి ఆపరేషన్ సమయంలో అత్యవసరంగా Bపాజిటివ్ బ్లడ్ అవసరం ఏర్పడింది. పోలీస్ మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ ప్రభాకర్ వెంటనే స్పందించాడు. ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈటూరు బొడ్రాయి ప్రతిష్టాపనకు ఎంపీకి ఆహ్వానం



**విశ్వంభర, నాగారం :** నాగారం మండలం ఈటూరు గ్రామంలో ఈనెల 18 19 20 తేదీల్లో జరుగు బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపనకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి శాలువాతో సన్మానించారు. గ్రామ పెద్దలు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింత రెడ్డి రాజగోపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాము యాదవ్, దూదిగాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## సీబీఎస్ఈ అకడమిక్ టాపర్లకు సన్మానం




**విశ్వంభర, బషీర్ బాగ్:** సీబీఎస్ఈ202425 పదవ తరగతి పరీక్షల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ అకడమిక్ టాపర్లను స్కూల్ వైస్ చైర్పర్సన్ మణికొండ ప్రార్ధన బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో నివృత్తి సంజీవ్ బహేటి, రుషికా జక్కుల అనే ఇద్దరు విద్యార్థినిలు వారి తండ్రులను కోల్పోయారని తెలిపారు. అయినప్పటికీ దుఃఖాన్ని దిగమింగి మొక్కవోని ధైర్యంతో వారు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ సీహెచ్.రేఖా రావు, ప్రీప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**- పూజల హరికృష్ణ, అత్తు ఇమామ్**



**విశ్వంభర, సిద్దిపేట :** బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు బుధవారం డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్‌కు మింగుడుపడడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈటల రాజేందర్ దివాలా కోరు రాజకీయాలు మానుకోవాలన్నారు. మరోసారి జగ్గారెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులను విమర్శిస్తే సహించమన్నారు. రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గంప మహేందర్ రావు, దేవులపల్లి యాదగిరి, మార్క సతీష్ గౌడ్, రజినీ, సన, సలీం, సాయిప్రతాప్, వంశీ పాల్గొన్నారు.

### అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి

## గురుప్రపూర్ణ జాతీయ అవార్డు




**విశ్వంభరన, కోదాడ :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురు ప్రపూర్ణ జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డు విశాఖపట్నంకి చెందిన అచీవర్స్ ఆర్గనైజేషన్ వారు డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును అనంతగిరి మండల తహసిల్దార్, హిమబిందు చేతుల మీదుగా డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకోవడం జరిగింది. డాక్టర్ దివ్యమూర్తి లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతైనా అవసరమని తహసిల్దార్, హిమబిందు తెలియజేశారు. తదనంతరం , వ్య మూర్తిని తహసిల్దార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటి వరకు తనకు 62 అవార్డులు వచ్చాయని 107 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల తహసిల్దార్ హిమబిందు, సిబ్బంది, మహేశ్వర నాగేశ్వరరావు, జ్యోత్స్న, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**విశ్వంభర, సూర్యాపేట :** జిల్లాలో చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భరోసా ఇచ్చారు. బుధవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తిరుమలగిరి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా తిరుమలగిరి ఎఎస్ఆర్ రైస్ మిల్లును ఆకస్మితంగా తనిఖీ చేశారు. మిల్లర్లను కొనుగోలు సెంటర్ నుంచి వచ్చిన లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అనంతరం రాజన్న కోక్యా నాయక్ తండాలోని నర్సరీని సందర్శించి బెడ్ లో ఉన్న ఖాళీలను అందులో నూతన విత్తనం ను వేసి వన మహోత్సవం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినారు. రాజన్న కొక్య నాయక్ తండా లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ని పరిశీలించారు. ఇసుక సకాలంలో అందుతుందా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చేసే మేస్త్రిని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తిచేయాలని తెలిపారు. తదుపరి తొండలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలోని సీరియల్ రిజిస్టర్ లను తనిఖీ చేసి సీరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకి తరలించాలని నిర్వాహకులకి సూచించారు. నాణ్యత కలిగిన ధాన్యమును కొనుగోలు చేసి గ్రేడింగ్ ను ముందే రైతులకు తెలియజేయాలని నిర్వాహకులకు తెలిపినారు. ఇప్పటి వరకు తొండ ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 5539.20 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కి తెలియజేసారు. తొండ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థుల యూనిఫాంల కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. యూనిఫాములను పరిశీలించి నాణ్యతగా కుట్టాలని మహిళలను కోరారు. తొండ గ్రామపంచాయతీ రికార్డులను ఆకస్మితంగా తనిఖీ చేశారు. తదుపరి నిర్మాణంలో ఉన్న తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీరు సరఫరా, టాక్స్ వసూలు, బిల్డింగ్ అనుమతులు, యల్ ఆర్ ఎస్ పై పలు విషయాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్, తహసిల్దార్ బి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏపిఎం మధుసూదన్, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు యాకుబ్ రెడ్డి, కిరణ్, వివోఏ సంధ్య, సులోచన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సందీప్ సుల్తానియా.
- విశ్వంభర, హైదరాబద్

# 72 కల్తీ మద్యం బాటిళ్ల పట్టివేత

- కారు సీజ్, ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**విశ్వంభర, హైదరాబాద్ :** ఫంక్షన్ హాల్స్ లో జరుగుతున్న పంక్షన్స్, నివాస గృహాల్లోను, ఇతర పార్టీలు జరుగుతున్నాయనే సమాచారం తెలిస్తే చాలు.. సార్.. ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఖరీదైన మద్యం బాటిళ్లు ఉన్నాయి. మద్యం దుకాణాల్లో లభించే మద్యం బాటిళ్ల ధరలపై రూ. 500 నుంచి రూ.వేయి తగ్గింపు ధరలకు వస్తాయని నమ్మబలికి ఢిల్లీ లేబుల్స్ బాటిళ్లలో కల్తీ మద్యం, తక్కువ ధరల మద్యాన్ని మిక్సింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్న ముఠాను శంషాబాద్ డి టి ఎఫ్ , ఎక్సైజ్ సిబ్బంది గుట్ట రట్టు చేసింది. ఢిల్లీకి చెందిన 72 బ్లాక్ లెబుల్ మద్యం బాటిళ్లను ,కారును స్వాధీనం చేసుకొని సత్తా చాటిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.

**వివరాల్లోకి వెళితే..**

రాజేంద్రనగర్ కాటేదాన్ ప్రాంతంలో జరుగుతున్న ఒక ఫంక్షన్ కు ఒక ముఠా మద్యాన్ని సరఫరా చేస్తామని కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కారు నాలుగు కాటన్లలో మద్యం బాటిళ్లను తరలిస్తున్న సమయంలో శంషాబాద్ డి టి ఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. 72 మద్యాం బాటిళ్లు(54 లీటర్ల ) , కారును, రెండు సెల్ ఫోన్లను,ఇద్దరు వ్యక్తులను అదు పులోకి తీసుకొని విచారిస్తున్నారు పట్టుకున్న బ్లాక్ లెబుల్ మద్యాన్ని పరిశీలించినపుడు అది ప్యూరియస్ లిక్కర్‌గా ఉందని గుర్తించారు. పట్టుకున్న మద్యం , కారు విలువ కలిపి రూ. 20 లక్షలుగా ఉటుందని అంచనా వేశారు. తక్కువ ధరలకు మద్యం వస్తుందని సేవిస్తే ప్రాణాలకు హాని జరుగుతుందని శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణ ప్రియ అన్నారు. ఇలాంటి మద్యాన్ని ఎవ్వరు కొనుగోలు చేయ వద్దని, కేసుల పాలు కాకూడదని విజ్ఞప్తి చేశారు. నకిలీ మద్యాన్ని పట్టుకున్న డి టి ఎఫ్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, డిప్యూటి కమిషనర్ పి. ద`శరథ్, ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణప్రియలు అభినందించారు.

## సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్ వాలీబాల్, హ్యాండ్ బాల్, ఇతర ఆటలను ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నూకల వేణుగోపాల్ రెడ్డి , వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మెద మహేందర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రవి నాయక్ , సీనియర్ పిఈటి వెంకటేశ్వర్లు,సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అడోత్ అశోక్, వాలీబాల్ సీనియర్ కోచ్ నాగరాజు వాలీబాల్ కోచ్ గడగోజు అశోక్, ఉత్తమ ఉపాధ్యాయులు కృష్ణ కాంత్ గారు వెంకన్నగారు, జగన్ నాయక్ , వద్దే రాజు, జోహార్ నాయక్, జి జే సివాకర్స్ అసోసియేషన్ ముఖ్య సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక ఉపనయనం



**విశ్వంభర, నార్కట్పల్లి :** మండలంలోని శ్రీ సోమేశ్వర శివ జ్ఞాన పీఠం నందు, ఘనంగా ఉపనయన కార్యక్రమం నిర్వహించారు,కార్యక్రమానికి ముఖ్య అతిధులు కీసర సాయిధామం పీఠాధిపతి రామానంద ప్రభుజి, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి దంపతులు హాజరైనారు. వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన చిన్నారుల కు శాస్త్రోక్తంగా ఉపనయనాలు జరిపించారు,అనంతరం అన్నదాన వితరణ చేశారు కార్యక్రమంలో సోమేశ్వర శివ జ్ఞానపీఠం అధ్యక్షురాలు పోతులపాటి అరుణ, ఉత్తరాధికారి జయారపు రామకృష్ణ, చెరువుగట్టు ప్రధానార్చకులు రామలింగేశ్వర శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్వాహణ అవగాహన సదస్సు

**విశ్వంభర, ఖైరతబాద్ :** శ్రీ వాసవి సేవ కేంద్రం ఖైరతాబాద్ ఆధ్వర్యంలో గోశాల నిర్వాహకులు ఎదుర్కుంటున్న సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా పచ్చ గడ్డి దాన సమస్యలపై అవగాహన చర్చ. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి గోశాల నిర్వాహకులు పాల్గొన్న వచ్చు. ఈ చర్చలో పాల్గొన వలసిన వారు శ్రీనివాస్ రెడ్డి(9052286688) నెంబర్ సంప్రదించాలని కోరారు.

## దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, వెల్దండ:** వెల్దండ మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కదారి శ్రీనివాస్ యాదవ్ కొట్ర గ్రామంలో నిర్మిస్తోన్న చెన్నకేశవ దేవాలయ నిర్మాణానికి బుధవారం రూ. 10,116 ఆర్థిక సాయాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ జంగయ్య, అడ్వకేట్ మల్లయ్య, గ్రామస్తులు వెంకటయ్య, అల్లాజీ హుస్సేన్, కృష్ణయ్య, నిరంజన్ ఉన్నారు.

# ఏఎన్ఎంను విధుల నుంచి తొలగించాలి

- పోలేపల్లి రామ్ నగర్ గ్రామస్తుల వినతి



**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి మండల పరిధిలోని విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలేపల్లి రామ్ నగర్ పల్లె దవాఖాన ఏఎన్ఎంను విధుల నుంచి తొలగించాలని బుధవారం గ్రామస్తులు డాక్టర్ వంశీ కృష్ణకు వినతి పత్రం అందచేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం పోలేపల్లి రాంనగర్‌లో గత ఏడు సంవత్సరాలుగా ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న విజయ లక్ష్మీ సరిగ్గా విధులకు హాజరు కాకుండా గర్భిణీలను, బాలింతలకు, వృద్ధులకు బీపి, షుగర్, టెస్టులు మెడిసన్ అందియకుండా ఇబ్బందులకు గురించేస్తుందన్నారు. దూర ప్రాంతాల్లో వున్నా తండాల్లో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి వెళ్లకుండా పల్లె దవాఖానకు రండి వేస్తాను అని నెలలో రెండు సార్లు పల్లె దవాఖానకు పిలిపించుకొని అది కూడా ఆమె చెప్పిన సమయంలో రానియెడల వ్యాక్సిన్ వేయకుండా వెళ్లి పోతుందన్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దుర్భశాలడుతూ వారిపై వితండవాదం చేస్తుందని, విషయంపై పలుమార్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పలు వార్త పత్రికలలో కథనాలు వచ్చిన మండల, జిల్లా వైద్యాధికారులు మెమోలకే పరిమితం చేసినప్పటికి తన తీరు మార్చుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలే పల్లి పల్లె దావఖన పరిధిలోని తక్కేళ్లపల్లి, బోటిమీది తండా, పాలెంతండా, చౌళ్ల తండా, పోలేపల్లి, గ్రామస్థులము కలిసి సుమారు వంద మందితో సంతకాలు చేయించి ఏఈ ఏఎన్ఎం ను విధుల నుండి తొలగించాలని విన్నవించారు. ఉదయం 9గంటల నుండి 4గంటల వర కు పల్లె దావాఖాలో వైద్య సేవలు అందించవలసివుండగా వారంలో 2రోజులు అదికూడా ఉదయం 11గంటలకు హాజరై 12:30 వెళుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఏఎన్ఎంపై చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని, అలాగే పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందేలా నూతన ఏఎన్ఎంను ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌ని సమాకూర్చాలని వినతిపత్రంలో కోరారు. లేని యెడల కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందచేసిన వారిలో ముద్దం శేఖర్ గౌడ్, తరుపతి, శంకర్, సతీష్, వెంకటేష్ తదితరులున్నారు.

## మహిళ గొంతు కోసి.. హత్య.. వీడిన మిస్టరీ..



**హైదరాబాద్:** చాంద్రాయణగుట్ట ఐదు రోజుల క్రితం జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. తనను పెళ్లి చేసుకోవాలని మహిళ ఒత్తిడి చేయడంతోనే వ్యక్తి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. మహిళ గొంతు కోసి.. హత్య చేసి.. తగులబెట్టాడు.. అపై తనకేం తెలియనట్టు బయటకు వచ్చి కేకలు పెట్టాడు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పే యత్నం చేశాడు. మహిళ ఆత్మహత్య చేసుకుందని చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.కూలి పనులు చేసుకుంటూ కేశవగిరిలో నివాసం ఉంటున్న కేతావత్ బుజ్జి అనే మహిళ.. భర్త రూప్లా చనిపోవడంతో.. ఒంటరిగా ఉంటోంది. వెస్ట్ బెంగాల్ కు చెందిన మేస్త్రీ జుల్ఫికర్ అలీతో బుజ్జికి అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో బుజ్జి ఇంటి పక్కనే అతను అద్దెకు దిగాడు. వివాహం చేసుకోవాలని అతనిపై బుజ్జి ఒత్తిడి తెచ్చింది. దీంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు జుల్ఫికర్ అలీ హత్యకు ప్లాన్ చేశాడు. ఈ నెల 8న అర్ధరాత్రి బుజ్జి గొంతు కోసి హత్య చేశాడు. బుజ్జి మృతదేహాన్ని ఇంట్లోనే తగలబెట్టి.. బయటకు పరిగెత్తుకు వచ్చి.. ఏమీ తెలియనట్లు బుజ్జి ఇంట్లో మంటలు చెలరేగాయి అంటూ..

కేకలు పెట్టి చుట్టు పక్కలవాళ్లను లేపాడు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కాల్ డేటా ఆధారంగా జుల్ఫికర్ అలీయే హత్య చేశాడని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.ఇన్స్పెక్టర్ రౌతు గోపీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన కేతావత్ బుజ్జి అలియాస్ లక్ష్మి(40) కేశవగిరి హిల్స్ ప్రాంతంలో ఏడేళ్లుగా ఓ ఇంట్లో అద్దెకుంటోంది.. లేబర్ అడ్డా మీద కూలి పనికి వెళ్లేదని చెప్పారు. భర్త రూప్లా పెళ్లయిన ఐదేళ్లకే మృతిచెందారని, ఆమెకు ఒక కొడుకు ఉన్నాడని, అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడన్నారు.

## పోస్టాఫీస్ స్కీంలో రూ.10 లక్షల పెట్టుబడి..




**హైదరాబాద్:** ప్రస్తుత ఆర్థిక ప్రపంచంలో అనేక మంది కూడా తక్కువ సమయంలో పెద్ద మొత్తాలను పొం దాలని చూస్తున్నారు. ఇదే సమయంలో ఇంకొంత మంది మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా చేసిన పెట్టుబడులు డబుల్ కావాలని కోరుకుం టున్నారు. ఇలాంటి వారికి పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంబెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. ఈ స్కీంలో మీరు ఇన్వెస్ట్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రిస్క్ ఫ్రీ ఇన్వెస్ట్మెంట్ సౌకర్యం మీకు లభిస్తుంది. అయితే ఈ స్కీంలో 10 లక్షల రూపాయలు పెట్టుబడి చేస్తే ఎంత కాలంలో డబుల్ అవుతుంది. ఈ పథకం లాభాలు ఏంటనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీం అనేది ఫిక్స్డ్ డిపాజిట్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది 1, 2, 3, 5 సంవత్సరాల వరకు ఉంటుంది. ఆ తర్వాత దీన్ని ప్రతి 5 సంవత్సరాలకు పొడిగింపు చేసుకోవచ్చు. దీంతోపాటు వడ్డీ రేటు కూడా ప్రభుత్వం నిర్ణయించే విధంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. కాని ఒకసారి మీరు డిపాజిట్ చేసిన తర్వాత, ఆ కాలానికి ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేటు మాత్రమే మీకు వర్తిస్తుంది.రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే..మీరు పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంలో రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే, ప్రస్తుతం 7.5% వార్షిక వడ్డీ రేటు ప్రకారం మీకు పదేళ్ల తర్వాత రూ.21 లక్షలు లభిస్తాయి. కాంపౌండ్ ఇంట్రెస్ట్ విధానంలో 10 ఏళ్ల తర్వాత ఈ మొత్తం మీకు లభిస్తుంది. దీనికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు సంబంధం ఉండదు. కాబట్టి మీరు చేసిన పెట్టుబడిని ఎలాంటి రిస్క్ లేకుండా పొందుతారు.

## ఎలుగుబంటి సంచారం.. బిక్కుబిక్కుమంటున్న జనం



**జన్నారం, మే14 :** మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణ్యం సమీపంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషనులోకి రాత్రి వేళల్లో ఎలుగుబంటి వస్తుండడంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం తెల్లవారుజామున ఓ ఎలుగు బంటి స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లోకి రావడంతో సబ్ స్టేషనులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఆ ఎలుగుబంటిని చూసి అవాక్కై ఆందోళనకు గురయ్యారు. గత వారం రోజులుగా ఓ ఎలుగుబంటి విద్యుత్ శాఖ సబ్ స్టేషన్, జువ్విగూడ, పైడిపల్లి, జింకల పునరుత్పత్తి కేంద్రం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా రాత్రి వేళల్లో, వేకువజామున తిరుగుతుందని, తాము ఆ ఎలుగుబంటిని చూశామని పలువురు ప్రజలు తెలిపారు.దీంతో సబ్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ రాత్రులు కాలం గడుపుతూ, ఎప్పుడు తెల్లవారుతుందోనని భయంతో వణికిపోతున్నారు. ఎలుగుబంటి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందేమోనని విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు మరింత భయాందోళనకు లోనవుతున్నారు. అభయారణ్యానికి విద్యుత్ సబ్ స్టేషన్, ఆయా గ్రామాలు పక్కనే ఉండడంతో వన్యప్రాణులు రాత్రి, తెల్లవారుజాముల్లో సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై స్థానిక అటవీ బీట్ అధికారిణి లాల్బాయిని మధ్యాహ్నం సంప్రదించగా, అడవిలోని వన్నెప్రాణులు రాత్రి సంచరిస్తాయన్నారు. ఈ మార్గం రాత్రి, తెల్లవారుజామున ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి నడక కోసం వచ్చే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు

## కిల్లర్ టైగర్ చిక్కింది బోనులో బంధించి చంద్రపూర్‌కు తరలింపు



**ఉమ్మడి ఆదిలాబాద్ :** తెలంగాణ సరిహ ద్దుల్లోని చంద్రపూర్ జిల్లాలో నాలుగు రోజుల వ్యవధిలోనే ఐదుగురిపై పంజా విసిరి పొట్టన పెట్టుకున్న కిల్లర్ టైగర్ ను ఎట్టకేలకు రెస్క్యూ టీం వలపన్ని పట్టుకుంది. చంద్రపూర్ అటవీ ప్రాంతంలో వరుస దాడులతో హడలెత్తిస్తూ అటవీ శివారు గ్రామాల ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి జాడ కోసం ప్రత్యేక అటవీ సిబ్బంది గత మూడు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించింది. చంద్రపూర్ జిల్లా డోంగర్ గావ్ అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను పసిగట్టిన సిబ్బంది ప్రత్యేక బోను ఏర్పాటు చేసి మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహ లేకుండా చేశారు. అనంతరం చంద్రపూర్ జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సంరక్షణ కేంద్రానికి తరలించినట్టు అటవీ క్షేత్రాధికారి విశాల్ సాల్కర్ తెలిపారు. ఈ పెద్దపులి తన పిల్లలతో కలిసి ముగ్గురు మహిళలపై దాడి చేసి హతమార్చినట్టు అధికారులు నిర్ధారించారు. పెద్దపులి పిల్లల జాడ కోసం గాలిస్తున్నామని తెలిపారు.వరుస దాడులతో భయం భయం..చంద్రపూర్ జిల్లా సరిహద్దుల్లో అడవికి వెళ్లిన తునికాకు కూలీలపై పెద్దపులి దాడిచేసిన ఘటన సరిహద్దు అటవీ ప్రాంతంలో అలజడి రేపింది. పులుల అభయారణ్యంలోకి కూలీలు వెళ్లవద్దని తునికాకు సేకరణ కూడా నిలిపివేశామని అటవీ అధికారులు విధించారు. అయితే పెద్ద పులుల సంచారం పెరగడంతో ఆదివాసీ గిరిజన పల్లెల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

ఫలించిన రెస్క్యూ ఆపరేషన్ఐదుగురు తునికాకు కూలీలను హతమార్చిన పెద్దపులి బోనులో చిక్కడంతో అటవీ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ఫలించింది. దీంతో ఆదివాసీ కూలీలు, సామాన్య ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెల 10న చంద్రపూర్ జిల్లా సిందెవాహి తాలూకా మెండమాల గ్రామానికి చెందిన తునికాకు కూలీలపై పంజా విసిరి ముగ్గురు మహిళలను పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. చార్గావ్ అటవీ క్షేత్ర పరిధిలోని ఓ చెరువు సమీపంలో కొంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాసిండే (51) అనే ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. మరుసటి రోజు 11న మూల్ తాలుకా నాగోడ గ్రామానికి చెందిన విమల షిండే (64) అనే మహిళపై దాడి చేసి పులి హతమార్చింది. వరుస దాడులతో హడలెత్తించిన మ్యాన్ ఈటర్ ను పట్టుకునేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేయగా ఒక బోనులోకి దూరి పెద్దపులి చిక్కింది.

# సోఫియా ఖురేషీని అలా చూడటం ఏమిటి మంత్రివర్యా



**మధ్యప్రదేశ్:**కలలో కూడా కొందరు గురించి తప్పుగా అనుకోకూడదు. ఒకవేళ అనుకుంటే అంతకు మించిన పాపం మరొకటి ఉండదు. క్రమశిక్షణకు మారుపేరుగా.. దేశ భక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే వారిని ఉద్దేశించి పల్లెత్తు మాట అన్నా అది పెద్ద తప్పే అవుతుంది. అందులోనా కీలక స్థానాల్లో ఉన్న వారు మరింత ఒళ్లు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఎవరేం చెప్పినా.. ఈ దేశంలో అన్ని మతాల వారు ఉండాల్సిందే. అప్పుడే భారతదేశం అవుతుంది. సనాతన ధర్మాన్ని అభిమానించి.. ఆరాధించే వారు ఎవరైనా సరే ఇందుకు ఒప్పుకుం టారు.ఎందుకంటే హిందూ సనాతన ధర్మం ఎప్పుడూ అన్య మతాల్ని ద్వేషించలేదు. అకారణంగా నిందించలేదు. ఆ సంస్కారం హిందూ సనాతన ధర్మానిది. అందరికి తగినంత స్వేచ్ఛను ఇచ్చిందన్నది నిజం. అలాంటి గొప్ప ధర్మాన్ని పరిమిత దృక్పథంతో చూస్తూ.. తప్పుడు వ్యాఖ్యలు చేయటం తప్పు అవుతుంది. ఇదంతా ఎందుకంటే మధ్యప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా చేసిన ఘన కార్యం కారణంగానే.తాజాగా ఆయన మాట్లాడుతూ చేసిన ఒక వ్యాఖ్య వివాదాస్పదంగా మారటమే కాదు.. ఆయన వ్యాఖ్యలు విన్న ప్రతి ఒక్కరు తిట్టిపోస్తున్నారు. పాకిస్తాన్ తో జరిగిన పోరుకు సంబంధించిన వివరాల్ని మీడియాకు అందజేసిన వీర నారీమణుల్లో సోఫియా ఖురేషీ ఒకరు. ఆమెను మతం కోణంలో చూడటం మధ్యప్రదేశ్ మంత్రి చేసిన ఘోర తప్పిదం. 'ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. ఉగ్రవాదుల మతానికి చెందిన సోదరిని.. సైనిక విమానంలో మోడీజీ పాక్ కు పంపించి పాఠం నేర్పించారు' అంటూ నోరు పారేసుకున్నారు.ఈ వ్యాఖ్యలు విన్న వారెవరూ ఆయనో బాధ్యత కలిగిన మంత్రిగా భావించరు. ఆయన వ్యాఖ్యలు పెనుదుమారంగా మారాయి. ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్న వేళ.. మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఆయన్ను పిలిచి చివాట్లు పెట్టింది. దీంతో తన తప్పును తెలుసుకున్న సదరు మంత్రి.. తాను చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే పదిసార్లు క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనసు వికలమై అలాంటి వ్యాఖ్యలు చేసినట్లుగా పేర్కొన్నారు. కులాలకు.. మతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లుగా షా స్పష్టం చేశారు. అయినా.. సోఫియా ఖురేషీ లాంటి వారికి మతాన్ని అంటకట్టటానికి మించిన దుర్మార్గం మరొకటి ఉండదు. ఇలాంటి తప్పులు తమ నేతలతో జరగకుండా బీజేపీ అధినాయకత్వం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# దేశంలో ట్రంప్ టవర్స్ మరో పెను సంచలనం

**అమెరికా:**గురుగ్రామ్ రియల్ ఎస్టేట్ మార్కెట్లో సరికొత్త సంచలనం నమోదైంది. నగరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్, ఆరంభించిన మొదటి రోజే పూర్తిగా అమ్ముడై రికార్డు సృష్టించింది. ఈ మెగా సేల్ ద్వారా డెవలపర్లు స్మార్ట్‌వరల్డ్, ట్రైబెకా ఏకంగా 3,250 కోట్ల అమ్మకాలు సాధించారు. స్మార్ట్‌వరల్డ్ నిర్మాణం, అభివృద్ధి, కస్టమర్ అనుభవాన్ని పర్యవేక్షిస్తుంది. ట్రైబెకా డిజైన్, మార్కెటింగ్, విక్రయాలు, నాణ్యత నియంత్రణ.. భారతదేశంలో ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

భారతదేశంలో ట్రంప్ బ్రాండ్: ఇది గురుగ్రామ్‌లో రెండవ ట్రంప్-బ్రాండెడ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్. భారతదేశంలో ఆరవది. భారతదేశం ప్రస్తుతం అమెరికా వెలుపల ట్రంప్ బ్రాండ్‌కు అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది.- విక్రయానికి కారణాలు:ఈ అద్భుతమైన విక్రయం గురుగ్రామ్‌లో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ పట్ల పెరుగుతున్న ఆకాంక్షను.. ట్రంప్ బ్రాండ్ పట్ల ఉన్న బలమైన ఆకర్షణను స్పష్టంగా తెలియజేస్తుంది. ముఖ్యంగా అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు ,ప్రవాస భారతీయుల నుండి అల్ట్రా-ప్రీమియం బ్రాండెడ్ నివాసాలకు భారీ డిమాండ్ ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, విశిష్టమైన డిజైన్ , ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రపంచవ్యాప్త ప్రతిష్ట




ఈ ప్రాజెక్ట్ విజయానికి దోహదపడ్డాయి.స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్ మాట్లాడుతూ "ట్రంప్ రెసిడెన్సెస్ పట్ల అసాధారణ స్పందన భారతదేశంలో ప్రపంచ స్థాయి జీవనశైలి పట్ల ఉన్న ఆకాంక్షకు నిదర్శనం" అని పేర్కొన్నారు. ట్రైబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా మాట్లాడుతూ "ఈ ప్రారంభం ట్రంప్ బ్రాండ్ యొక్క అద్భుతమైన ఆకర్షణను భారతదేశంలోని అత్యంత వివేకం గల కొనుగోలుదారులతో ఇది ఎంత లోతుగా ప్రతిధ్వనిస్తుందో రుజువు చేస్తుంది. మొదటి రోజే 3,250 కోట్ల అమ్మకాలు సాధించడం దేశంలోనే అతిపెద్ద లగ్జరీ డీల్స్‌లో ఒకటిగా నిలుస్తుంది" అని అన్నారు.- గురుగ్రామ్ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలోపేతం:

ఈ ప్రాజెక్ట్ విజయం గురుగ్రామ్‌ను హై-ఎండ్ జీవనశైలికి కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుంది. మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య కేంద్రాలు ఉన్నత జీవన ప్రమాణాలు గురుగ్రామ్‌ను విలాసవంతమైన గృహ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుస్తున్నాయి. డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం కూడా ధరల పెరుగుదలకు ఇలాంటి ప్రాజెక్టులకు భారీ స్పందనకు ఒక కారణం అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఉత్తర భారతదేశంలో ట్రంప్ బ్రాండ్‌తో నిర్మించిన రెండవ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ఇది. మొదటి ప్రాజెక్ట్, ట్రంప్ టవర్స్ ఢిల్లీ ఎన్‌సిఆర్, కూడా గురుగ్రామ్‌లోనే ఉంది. ఇది 2018లో ప్రారంభించబడింది. ఇప్పటికే పూర్తిగా అమ్ముడైంది. దీని డెలివరీ ఈ నెలాఖరులోగా జరగనుంది. మొదటి ప్రాజెక్ట్ విజయం కూడా రెండవ ప్రాజెక్ట్‌పై కొనుగోలుదారుల నమ్మకాన్ని పెంచింది.మొత్తంగా గురుగ్రామ్‌లోని రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్ ప్రారంభించిన రోజే పూర్తిగా అమ్ముడవడం భారతీయ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క బలాన్ని.. సంపన్న కొనుగోలుదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ భావిస్తున్నారు.

# అదే పని మళ్లీ చేస్తే.. ప్రపంచ పటంలో పాక్ ఉండదు..




**మధ్యప్రదేశ్ :**మిగిలిన సంగతులు ఎలా ఉన్నా.. మోడీ మంత్రివర్గంలోని కేంద్ర మంత్రులు ఒక అంశాన్ని మాత్రం తూచా తప్పకుండా పాటిస్తారు. విషయం ఏదైనా.. అంశం మరేదైనా.. స్పందించే విషయంలో ఆచితూచి అన్నట్లు వ్యవహరిస్తారు. స్వతంత్రంగా.. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టపడరు. తమ మనసులోని మాటల్ని వెల్లడించేందుకు సంకోచిస్తారు.ఇందుకు గడ్కరీ ఒక్కరు మాత్రమే మినహాయింపుగా చెప్పాలి. మోడీ.. అమిత్ షా ఇద్దరిని విడదీసి చూడలేం కాబట్టి.. ఆ ఇద్దరిని వదిలేస్తే.. మిగిలిన కేంద్రమంత్రులు నోరు విప్పేందుకు.. ఆయా అంశాల మీద మాట్లాడేందుకు ఆసక్తి చూపరు.భారత్ - పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల మీద కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తప్పించి ఇంకెవరూ మాట్లాడటం కనిపించదు. రాజ నాథ్ సింగ్ కూడా రక్షణ మంత్రి కావటంతోనే మాట్లాడారని చెప్పాలి. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన నేపథ్యంలో.. పరిస్థితులు నెమ్మదిగా యాథావిధిగా మారుతున్న సందర్భంలో కేంద్ర మంత్రి ఒకరు స్పందించిన తీరు ఆసక్తికరంగా మారింది.రోటీన్ కు భిన్నంగా చోటు చేసుకున్న ఈ ఉదంతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయన.. తాజాగా మాట్లాడుతూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ మరోసారి ఉల్లంఘిస్తే ప్రపంచ పటంలో తన ఉనికిని కోల్పోతుందని హెచ్చరించారు. పాక్ అహంకారాన్ని ప్రపంచ దేశాల నేతలు సైతం ఎండగడ ంతున్నట్లుగా పేర్కొన్నారు.ఛత్తీస్ గఢ్ లోని అంబికాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మోర్ అవాస్ మోర్ అధికార్ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన.. పహల్గాం ఉగ్రఘటనకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం పాక్ కు గట్టిగా బదులిచ్చినట్లుగా పేర్కొన్నారు. "మన ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచిన వాడి నట్టింటికి వెళ్లి నాశనం చేయటం దేశ శౌర్యానికి ప్రతీక. భారత్ ఎవరితోనూ గొడవలు పెట్టుకోదు.

# ఊచకోతను గుర్తుకు తెచ్చేలా మైక్రోసాఫ్ట్ లేఆఫ్ లు

**హైదరాబాద్:** సాంకేతికత పెరిగే కొద్దీ.. మానవ వనరుల్ని తక్కువగా వినియోగించి మెషిన్లతో పని చేయించటం ఎక్కువ చేయటం చూస్తున్నదే. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో కోత పెట్టే దిశగా కంపెనీలు అడుగులు వేస్తుంటాయి. తాజాగా దిగ్గజ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల లేఆఫ్ ఊచకోతకు సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సిబ్బందిలో కొందరిపై వేటు వేసేందుకు ప్లాన్ చేసింది. తాజా నిర్ణయం వేలాది మంది ఉద్యోగులపై ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు.ఈ లేఆఫ్ ల సందర్భంగా రెండేళ్ల క్రితం అంటే.. 2023లో భారీగా లేఆఫ్ లను ప్రకటించటం.. దాదాపు పది వేల మంది ఉద్యోగుల్ని తొలగించటం తెలిసిందే. మైక్రోసాఫ్ట్ లో అతి పెద్ద లేఆఫ్ అదే అన్న విషయం అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. తాజా లేఆఫ్ లు.. 2023 తర్వాత చేపట్టే రెండో అతి పెద్ద లేఆఫ్ గా అభివర్ణిస్తున్నారు.సంస్థ వర్గాల నుంచి అందుతున్న అనధికార సమాచారం ప్రకారం ఈసారి లేఆఫ్ లు 3 శాతం వరకు




ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు 2.28 లక్షల మంది ఉంటారని అంచనా. ఇందులో కనిష్ఠంగా మూడు శాతం ఉద్యోగాల మీద కోత పెట్టేందుకు వీలుగా ప్లాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్కెట్ లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు వీలుగా సంస్థాగతంగా ఎప్పటికప్పుడు మార్పులు చేయటం మామూలే అని.. అలాంటి పనే తాజాగా జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో సంస్థ ఏదైనా.. తాను ఎదిగే కొద్దీ.. ఖర్చుల మీద కత్తి దూసే ధోరణి పెరుగుతోంది. ఖర్చుల కోత అన్నంతనే ఉద్యోగుల్ని తీసేయటం ఒక అలవాటుగా మారుతోంది. ఇందుకు దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్.. గూగుల లాంటివి కూడా మినహాయింపు కాకుండా పోతున్నాయి.మైక్రోసాఫ్ట్ తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్ మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడుతుందని చెబుతన్నారు. నిజానికి ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో పని తీరు ఆధారంగా కొంతమందిపై వేటు వేసింది సంస్థ. అయితే.. తాజాగా అమలు చేస్తున్న లేఆఫ్ లు.. ఉద్యోగుల పనితీరుతో సంబంధం లేదని చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్ మొదలు పెట్టిన తాజా లేఆఫ్ ల ఊచకోత రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు ఇదే తరహా బాట పట్టొచ్చన్న వినిపిస్తోంది.

# హత్యకేసులో టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్

**చిప్పగిరి:**'రాజకీయం, రౌడీయిజం ఒక్కటి కాదురొరేర్'... ఒక సినిమాలోని డైలాగ్. కాకపోతే రెండు అవి భక్త కవలలు అనేది చాలామంది అనుభ వజ్ఞుల అనుభవం! ఈ క్రమంలో తాజాగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి, ఎమ్మార్పీఎస్ రాయ లసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనా రాయణ హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుమ్మనూరు నారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు.అవును... హత్యకేసులో ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణను మంగ ళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్వగ్రామం చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామంలోని ఇంట్లో నారాయణ ఉన్నారనే పక్కా సమాచారంతో ఈస్పీ హుసేన్ పీరా, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో భారీఎత్తున పోలీసు బలగాలు గుమ్మనూరు చేరుకొని అరెస్ట్ చేశారు.




కాగా... కాంగ్రెస్ నేత చిప్పగిరి లక్ష్మీనారాయణ గుంతకల్లులో పనులు ముగించుకొని తన వాహనంలో స్వగ్రామం చిప్పగిరికి బయలుదేరగా.. గుంతకల్లు శివారులో రిల్వే గేటు వద్ద పక్కా ప్రణాళికతో.. టిప్పర్ తో ఢీకొట్టి, ఆ వెంటనే మారణాయుధాలతో అతిదారుణంగా హతమార్చిన సంగతి తెలిసిందే.లక్ష్మీనారాయణ 2007 నవంబర్ 18న జరిగిన కర్నూలు జిల్లా కీలక టీడీపీ నేత, కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైంకుంఠ శ్రీరాములు, ఆయన సతీమణి శకుంతలమ్మ దంపతుల జంట హత్య కేసులో ఏడో నిందితుడిగా ఉన్నారు. అయితే.. ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో దీనికి ప్రతీకారంగానే ఈ హత్య జరిగి ఉంటుందని భావిస్తున్నారు!అయితే... గుంతకల్లు టౌన్ లోని ఓ భూమి విషయంలో లక్ష్మీనారాయణకు, గుంతకల్లుకు చెందిన గౌసియాబేగం మధ్య విభేదాలు తలెత్తడంతో.. గౌసీయా ఈ హత్య చేయించారని పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో.. గైసీయాతోపాటు ఆమె పెద్దన్న, సైభాగ్య, రాజేష్ లతో పాటు మరో ఆరుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అట్టారి-వాఘా సరిహద్దు వద్ద కంటతడి పెట్టించే దృశ్యం

**న్యూఢిల్లీ** :గత నెల 23వ తేదీన పొరపాటున అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్థాన్ రేంజర్ల చేతికి చిక్కిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) కానిస్టేబుల్ పూర్ణం కుమార్ షా ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చారు. బుధవారం ఉదయం అట్టారి-వాఘా సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ అధికారులు ఆయనను క్షేమంగా స్వీకరించారు. ఈ పరిణామం నెల రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర దించింది. బీఎస్ఎఫ్ ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్థాన్ రేంజర్స్‌తో క్రమం తప్పకుండా నిర్వహించిన ఫ్లాగ్ మీటింగ్‌లు, ఇతర దౌత్యపరమైన కమ్యూనికేషన్ ఛానెళ్ల ద్వారా బీఎస్ఎఫ్ చేసిన అవిశ్రాంత ప్రయత్నాల వల్లే పూర్ణం కుమార్ షా తిరిగి రావడానికి కారణమయ్యాయని స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రక్రియ ఎంత క్లిష్టంగా సాగిందో ఊహించడం కష్టమే.పూర్ణం కుమార్ షా తండ్రి భోలా నాథ్ షా, తన కుమారుడు తిరిగి వస్తున్నాడనే సమాచారం అందుకున్న తర్వాత భావోద్వేగానికి గురయ్యారు. “నిన్న రాత్రి కొంతమంది సీనియర్ అధికారులు మాకు ఫోన్ చేసి ఈ శుభవార్త చెప్పారు. అతను విడుదల కాబోతున్నాడని తెలిపారు. అయితే, మాకు ఇంకా అధికారికంగా లిఖితపూర్వక సమాచారం అందాల్సి ఉంది” అని ఆయన అన్నారు. కుమారుడు క్షేమంగా తిరిగి వస్తున్నాడనే వార్త ఆయనకు ఎంతో ఊరటనిచ్చింది.ఈ ఘటన ఏప్రిల్ 23న



జరిగింది. పూర్ణం కుమార్ షా పంజాబ్‌లోని ఇండో-పాకిస్తాన్ సరిహద్దులోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా, సరిహద్దు సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న భారతీయ రైతులకు సహాయం చేస్తుండగా అనుకోకుండా పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లారు. అప్రమత్తమైన పాకిస్థాన్ రేంజర్స్ వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన జరిగిన తొలినాళ్లలో, సరిహద్దులో ఉన్న పాకిస్థాన్ రేంజర్స్ అధికారులు బీఎస్ఎఫ్ అధికారులతో ఫ్లాగ్ మీటింగ్‌లకు హాజరయ్యారు. అయితే, సరిహద్దులోని వివిధ ప్రాంతాల్లో ఇరు దేశాల సైనికుల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో, అన్ని స్థాయిల్లో కమ్యూనికేషన్ పూర్తిగా కట్ అయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా బీఎస్ఎఫ్ తన ప్రయత్నాలను విరమించుకుండా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉంది.పూర్ణం కుమార్ షా పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీకి చెందినవారు. ఆయన ఏప్రిల్ 10 నుంచి ఇండో-పంజాబ్ సరిహద్దులో ఒక ప్రత్యేక బృందంలో విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు దాటిన సమయంలో ఆయన తన అధికారిక యూనిఫామ్‌లో ఉన్నారు. ఇది కూడా ఆయన పొరపాటున సరిహద్దు దాటారనడానికి ఒక కారణం కావచ్చు. ఈ ఘటన రెండు దేశాల మధ్య నెలకొన్న సున్నితమైన సంబంధాలను మరోసారి గుర్తు చేసింది. సరిహద్దుల్లో పొరపాటున జరిగే ఇలాంటి ఘటనలు ఒక్కోసారి తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అయితే, ఈ విషయంలో ఇరు దేశాల సరిహద్దు భద్రతా దళాలు సంయమనం పాటించడం, దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం సానుకూల పరిణామం.పూర్ణం కుమార్ షా తిరిగి రావడం భారత ప్రభుత్వం, బీఎస్ఎఫ్ నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా చెప్పవచ్చు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇరు దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. సరిహద్దు నిర్వహణలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం, నివారించవచ్చు.

# భగవద్గీతపై ఒట్టేసి.. కెనడా విదేశాంగమంత్రిగా అనితా ఆనంద్ ప్రమాణం



**కెనడా:**కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో లిబరల్ పార్టీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో భారత సంతతికి చెందిన ఎంపీ అనితా ఆనంద్ కెనడా విదేశాంగ మంత్రిగా నియమితుల య్యారు. నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మార్క్ కార్నీ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించి, కీలకమైన విదేశాంగ వ్యవహారాల పోర్ట్‌ఫోలియోను అనితా ఆనంద్‌కు అప్పగించారు. గతంలో కెనడా రక్షణ మంత్రిగా పనిచేసిన ఆనంద్, పవిత్ర హిందూ గ్రంథమైన భగవద్గీతపై చేయిపెట్టి ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. కెనడా విదేశాంగ మంత్రి పదవిని చేపట్టిన తొలి హిందూ మహిళగా ఆమె నిలిచారు. ఈమె స్థానంలో గతంలో విదేశాంగ మంత్రిగా ఉన్న మెలోనీ జోలీ పరిశ్రమల పోర్ట్‌ఫోలియోకు మారారు.అనితా ఆనంద్ 1967 మే 20న నోవా స్కోటియాలోని కెంట్‌విల్లేలో జన్మించారు. ఆమె వయసు 57 సంవత్సరాలు. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ వైద్యులే, వారు 1960ల ప్రారంభంలో భారతదేశం నుండి కెనడాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి, సుందరం వివేక్ ఆనంద్, తమిళనాడుకు చెందిన జనరల్ సర్జన్, తల్లి సరోజ్ దౌలత్‌రామ్ పంజాబ్‌కు చెందిన అనస్థీషియాలజిస్ట్. అనిత వారి ముగ్గురు కుమార్తెలలో పెద్దదిబీ ఆమె సోదరీమణులు గీత , సోనియా.అనితా ఆనంద్ అత్యంత విద్యావంతురాలు. న్యాయశాస్త్రంలో బలమైన అకడమిక్ నేపథ్యం కలిగి ఉంది. ఆమె డల్హౌసీ విశ్వవిద్యాలయం, టొరంటో విశ్వవిద్యాలయం , ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో సహా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించింది. రాజకీయాల్లోకి రాకముందు, ఆమె యేల్ , టొరంటో విశ్వవిద్యాలయం వంటి వాటిలో లా ప్రొఫె సర్‌గా విశిష్ట వృత్తిని కలిగి ఉంది, ఆర్థిక మార్కెట్ల నియంత్రణ, కార్పొరేట్ గవర్నె న్స్‌లో ప్రత్యేకత సాధించింది. ఆమె ఆర్థిక నియంత్రణ, కారొ ్పరేట్ గవర్నెన్స్‌లో నిపుణురాలు కూడా.ఆమె కెనడియన్ న్యాయవాది, వ్యాపారవేత్త అయిన జాన్ నోల్టన్‌ను వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు.

రాజకీయ ప్రస్థానం:అనితా ఆనంద్ 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించి, అంటారియోలోని ఓక్విల్లే నియోజకవర్గం నుండి లిబరల్ పార్టీ అభ్యర్థిగా ఫెడరల్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఎన్నికైన వెంటనే, అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆమెను క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. 2019 నుండి 2021 వరకు, ఆమె ప్రజా సేవల , సేకరణల మంత్రిగా పనిచేశారు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో కెనడాకు వ్యాక్సిన్లు , వ్యక్తిగత రక్షణ పరికరాల సేకరణలో కీలక పాత్ర పోషించారు. ఆ తరువాత, ఆమె రెండేళ్లపాటు జాతీయ రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. రక్షణ మంత్రిగా, ఆమె ఉక్రెయిన్‌కు ఆర్థిక , సైనిక సహాయం అందించడంలో, అలాగే కెనడియన్ సాయుధ దళాలలో సాంస్కృతిక సమస్యలు , లైంగిక దుష్ప్రవర్తనను పరిష్కరించడానికి గణనీయమైన సంస్కరణలను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు, దీనికి గాను ఆమె విస్తృత ప్రశంసలు.. అనేక పురస్కారాలు అందుకున్నారు. 2023 మధ్యలో, ఆమెను ట్రెజరీ బోర్డుకు మార్చారు. అయితే, సెప్టెంబర్ 2024లో, ఆమె రవాణా ,అంతర్గత వాణిజ్య మంత్రిగా నియమితులయ్యారు.ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేసినప్పుడు, లిబరల్ పార్టీ నాయకత్వ రేసులో అనితా ఆనంద్ పేరు కూడా వినిపించింది. అయితే, ఆ తరువాత ఆమె తాను ప్రధాని పదవికి పోటీ చేయడం లేదని ప్రకటించారు.విదేశాంగ మంత్రిగా ఆమె నియామకం, ఇటీవల కొంత ప్రతిష్టంభన ఏర్పడిన భారతదేశం - కెనడా మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక సానుకూల చర్యగా చాలామంది భావిస్తున్నారు. ఆమె భారతీయ వారసత్వం, వివిధ మంత్రిత్వ శాఖలలో ఆమె గత అనుభవం కెనడా విదేశాంగ విధానానికి కొత్త దృక్పథాన్ని తీసుకువస్తాయని ఆశిస్తున్నారు

# ఎమ్మెల్సీలు పోయినా వైసీపీ బేఫికర్

**అమరావతి** :ఏ రాజకీయ పార్టీకైనా తమ పార్టీ నుంచి సాధారణ కార్యకర్త వెళ్ళినా ఎంతో కొంత బాధ ఇబ్బంది ఉంటుంది. అయితే ఒక రాజకీయ పార్టీగా సుదీర్ఘ కాలం మనుగడులో ఉన్న తెలుగుదేశంతో సమానంగా పదిహేనేళ్ళ వయసు మాత్రమే ఉన్న వైసీపీలో పెద్ద ఎత్తున జంపింగ్స్ జరుగుతున్నాయి. వైసీపీ నుంచి 2014 మొదలుపెడితే ఈ రోజు దాకా వెళ్ళిన వారు ఎంతో మంది.ఆ మాటకు వస్తే పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు కూడా గోడ దాటేయడం జరిగింది. బహుశా ఇది మరే పార్టీలో ఇంత రేంజిలో ఉండదేమో అని అంటారు. దానికి కారణం వైసీపీ అధినాయకత్వం అతి విశ్వాసం ధీమా కావచ్చు. దానిని వారు ఆత్మ విశ్వాసంగా చెప్పుకోవచ్చు కూడా. వైసీపీ ఏక శిలా సదృశ్యం . ఒక్కడితోనే ఏర్పడింది. ఇంత దాకా వచ్చింది.మళ్ళీ ఆ ఒక్కడుతోనే నిర్మాణం అవుతుంది అన్నదే ఆ పార్టీ థియరీ. కానీ పార్టీ అన్నాక అందరూ ఉండాలి. నాయకుడి ప్రజాకర్షణ శక్తి ఒక చోదక శక్తిగా పనిచేస్తుంది. గ్రాస్ రూట్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టంగా ఉండాలీ అంటే కనుక కచ్చితంగా అందరినీ పార్టీ లైన్ లో ఉంచుకోవాలి. అలాగే పార్టీ కోసం ఉంచుకోవాలి.అయితే వైసీపీలో ఎవరినీ బతిమాలే సీన్ ఉండదు. వారు పోతామంటే సైలెంట్ గా ఓకే అనేస్తారు అని చెబుతారు. అలా చాలా మంది బిగ్ షాట్స్ ని వైసీపీ



పోగొట్టుకుంది. ఇక చూస్తే కనుక ఓటమి తరువాత గడచిన పదకొండు నెలల కాలంలో వైసీపీ నుంచి ఎందొరో బయటకు వెళ్ళిపోయారు. ముఖ్యంగా పదవులలో ఉన్న వారు పార్టీ మారడం విశేషమే. రాజ్యసభ సభ్యులు అలా నలుగురు పార్టీ నుంచి బయటకు వచ్చారు.ఇక ఎమ్మెల్సీలుగా ఉన్న వారు కూడా వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. ఈ ప్రక్రియ అలా కొనసాగుతోంది కూడా. ఆ విధంగా చూస్తే తాజాగా శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న జకియా ఖానం వైసీపీకి తన పదవికి కూడా రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీని వల్ల వైసీపీకి భారీ షాక్ అని అంతా అంటున్నారు. అయితే వైసీపీ నిబ్బరంగానే ఉంది.ఎందుకంటే ఆమె కంటే ముందు ఒక అయిదురుగు వైసీపీని రాజీనామాలు చేశారు. వారంతా రాజీనామాలు చేసి నెలలు గడుస్తున్నా అవి ఆమోదముద్ర పొందలేదు. ఎందుకంటే శాసనమండలిలో చైర్మన్ గా ఉన్న వారు వైసీపీకి చెందిన కొయ్యే మోషెన్ రాజు. ఆయన వీటి మీద నిర్ణయం తీసుకోవాలి. ఆయన నిర్ణయం ప్రకటించడానికి కాల పరిమితి లేదు. ఆయన విచక్షణాధికారం బట్టి నిర్ణయం ప్రకటించవచ్చు.దాంతో ఈ రాజీనామాలు అక్కడ పెండింగులో ఉన్నాయి. దాంతో టెక్నికల్ గా వారంతా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలుగానే ఉంటారు. వారి రాజీనామాలు ఆమోదం పొందితేనే అవి కూటమికి దక్కుతాయి. మరో రెండేళ్ళకు పైగా మోషెన్ రాజు పదవీ కాలం ఉంది. అందువల్ల వైసీపీకి ఈ రాజీనామాల వల్ల ఇప్పట్లో వచ్చిన ముప్పేమీ లేదు అని అంటున్నారు. సో ఈ రోజున జకియా ఖానం రాజీనామా చేసినా రేపు మరొకరు చేసినా వైసీపీ బేఫికర్ గా ఉండవచ్చు అని అంటున్నారు.మరో వైపు చూస్తే రాజీనామాలు చేసి వెళు _న్న వారు కూడా వైసీపీలోనే ఉన్నత స్థానాలు అందుకున్న వారు తప్ప వారు బయటకు వెళ్ళి ఆ రేంజిలో సాధించేది ఏదీ ఉండదని అంటున్నారు. అదే విధంగా చూసుకుంటే కనుక బలమైన నాయకులు ప్రజాకర్షణ నాయకులు వైసీపీలో జగన్ తరువాత ఆ స్థాయిలో ఎవరూ లేరు అని అంటున్నారు.

# సైబర్ మాఫియా దుర్మార్గాల్ని కళ్లకు కట్టినట్లు చెప్పిన హైదరాబాదీ



**హైదరాబాద్** :సైబర్ మాఫియా ఎంత దారుణంగా.. దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్న విషయానికి సంబంధించిన వైనం వెలుగు చూడటం తెలిసిందే. టెలీకాలర్ ఉద్యోగం కోసమని వెళ్లి.. సైబర్ మాఫియా చేతిలో పడి.. కిందా మీదా పడి వారి చెర నుంచి తప్పించుకు వచ్చిన హైదరాబాదీ రహ్మాత్ ఖాన్. హైదరాబాద్ లోని మాదన్నపేటకు చెందిన ఇతను విదేశాల్లో టెలీకాలర్ ఉద్యోమన్న మాయమాటల్ని నమ్మి మోసం పోవటం తెలిసిందే.తాజాగా తెలంగాణ బ్యూరో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సైబర్ మాఫియా పని తీరు గురించి వివరించి విస్మయానికి గురయ్యేలా చేశారు. తన పేదరికాన్ని అసరాగా చేసుకున్న కశ్మీర్ కు చెందిన ట్రావెల్ ఏజెంట్ ఆఫిఖీబాబా.. లావోస్ లో టెలికాలర్ ఉద్యోగం ఉందని చెప్పి మోసగించాడని చెప్పారు. చివరకు తాను వెళ్లి సైబర్ మాఫియా చేతుల్లో పడినట్లు చెప్పారు. తనను మోసం చేసిన కశ్మీర్ ట్రావెల్ ఏజెంట్ మీద ఫిర్యాదు చేశారు.పోలీసులకు రహ్మాత్ ఖాన్ చెప్పిన విషయాల్ని అతని మాటల్లోనే చదివితే.. “లావోస్ లో టెలికాలర్ జాబ్ ఉందని చెబితే అందుకు అంగీకరించాను. ఇండియా నుంచి బ్యాంకాక్ తీసుకెళ్లారు. ఎయిర్ పోర్టులో బెల్ అనే ఇథోపియన్ నన్నురిసీవ్ చేసుకన్నాడు. పదకొండు గంటల బస్సు ప్రయాణం తర్వాత లావోస్ చేరుకున్నాం. అక్కడ నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ కు వెళ్లాం. అక్కడ చైనా వారు నడిపే ఒక సైబర్ కంపెనీలో ఉద్యోగం పేరుతో కాంట్రాక్ట్ మీద సంతకాలు తీసుకున్నారు. ఆ తర్వాత నా పాస్ పోర్టు.. ఫోన్ తీసుకున్నారు. సైబర్ మోసాల మీద పదిహేను రోజులు ట్రైనింగ్ ఇచ్చారు” అని చెప్పారు.ట్రైనింగ్ పూర్తి అయిన చెప్పారన్నారు.

# 24 గంటల్లో దేశాన్ని వీడి వెళ్లిపోవాలంటూ పాక్ అధికారికి భారత్ హుకుం

**న్యూఢిల్లీ** :భారత్ - పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల్ని కాల్పుల విరమణతో ఒక కొలిక్కి తీసుకొచ్చిన అనంతరం చోటు చేసుకున్న కీలక పరిణామంగా దీన్ని చెప్పాలి. భారత్ లో పని చేసే పాక్ హైకమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగిపై భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. సదరు అధికారిని 24 గంటల వ్యవధిలో దేశాన్ని విడిచి పెట్టి వెళ్లిపోవాల్సిందిగా సమన్లు జారీ చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు సదరు అధికారిని భారత ప్రభుత్వం పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించింది.దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వు మంగళవారం జారీ చేసింది. అసలేం జరిగిందంటే.. భారత్ లోని పాక్ హైకమిషన్ కార్యాలయంలో




విధులు నిర్వర్తిస్తున్న ఒక ఉద్యోగి పాక్ సీక్రెట్ సర్వీసు ఐఎస్ఐకు పని చేస్తున్నారని స్పష్టం చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ.. భారత రహస్యాల్ని పాక్ ఐఎస్ఐ సర్వీ సుకు అందజేస్తున్నట్లుగా పేర్కొంది.ఈ నేపథ్యంలో సదరు అధి కారి 24 గంటల వ్యవధిలో భారత్ ను విడిచి పెట్టి వెళ్లిపో వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. పాక్ దౌత్య కార్యాల యంలో పని చేసే రెహమాన్ అనే అధికారి దౌత్య అధికారి ముసుగులో గూఢచర్యం చేస్తున్నట్లుగా భారత్ పేర్కొంటూ సమ న్లు జారీ చేసింది. తాజా సమన్లు పాకిస్తాన్ హైకమిషన్ ఛార్జ్ డి అఫైర్స్ కు మే 13న అంటే మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లుగా కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

## టీడీపీని కాదని బీజేపీలో చేరిన వైసీపీ ముస్లిం ఎమ్మెల్సీ




**కడప:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎంపికై ఆ తర్వాత శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ కూడా పనిచేసిన జకియా ఖానం అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఒకే రోజు ఆమె రెండు సంచలనాలు రేపారు. ఇందులో ఒకటి ఇన్నాళ్లు తాను పనిచేసిన వైసీపీకి ఇప్పుడు అకారణంగా గుడ్ బై చెప్పడం అయితే టీడీపీలో చేరడానికి బదులు బీజేపీలో చేరిపోవడం మరొకటి. దీంతో ఏపీ రాజకీయాల్లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ తరపున తొలిసారి ఎమ్మెల్సీ అయిన కడప జిల్లా నేత జకియా ఖానంకు ఆ పార్టీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ కూడా చేసింది. జగన్ సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా ఆమెకు ఈ పదవి దక్కింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ఆమె వైసీపీకి దూరం కావడం ప్రారంభించారు. అదే సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ను కలిశారు. వారితో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. దీంతో ఆమె టీడీపీలో చేరడం ఖాయమని అంతా భావించారు. కానీ అక్కడే ట్విస్ట్ ఎదురైంది.టీడీపీలో చేరతారని భావించిన మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానం ఇవాళ అనూహ్యంగా బీజేపీలో చేరిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆమె కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. దేశంలో ముస్లిం వర్గాలు బీజేపీకి క్రమంగా దూరమవుతున్న వేళ జకియా ఖానం ఇలా అనూహ్యంగా కాషాయ పార్టీలో చేరడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అన్నారు. తమ పార్టీలో కుల మతాలకు తావు లేదని తెలిపారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ,
విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు.మరోవైపు జకియా ఖానం ఇలా టీడీపీని కాదని బీజేపీలో చేరడం వెనుక కూటమి వ్యూహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కడప జిల్లాకు చెందిన ఈ ముస్లిం ఎమ్మెల్సీని తమవైపుకు తిప్పుకోవడం ద్వారా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదన్న సంకేతాలు పంపడం కాషాయ పార్టీ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎలాగో మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవీకాలం ముగుస్తున్న తరుణంలో బీజేపీకి ఆ పదవి ఇచ్చేందుకు వీలుగా జకియా ఖానంను ఇలా తమ పార్టీలో చేర్చుకున్నట్లు కనిపిస్తోంది.

## విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు మరో గుడ్ న్యూస్



**విశాఖ:**ఏపీలోని రెండు కీలక నగరాలు విజయ వాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజె క్టులు నిర్మించేందుకు కూటమి సర్కార్ చేస్తు న్న ప్రయత్నాలకు ఊతం లభిస్తోంది. ఇప్ప టికే ఈ రెండు ప్రాజెక్టుల డీపీఆర్ లు సిద్ధం చేసే ప్రక్రియతో పాటు టెండర్ల ప్రక్రియకూ రంగం సిద్ధమవుతుండగా.. ఇప్పుడు వీటికి మరో గుడ్ న్యూస్ అందింది. దీంతో ఇవాళ ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది.విజయవాడ,విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ లకు రుణాలు ఇచ్చేందుకు పలు విదేశీ బ్యాంకులు ముందుకొస్తున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఇవాళ ప్రకటించింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్టారెడ్డి సమావేశం అయ్యారు. ఇందులో ఏపీలో మెట్రో ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేందుకు జైకా,ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆసక్తి చూపినట్లు ఆయన తెలిపారు.విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బ్యాంకు ప్రతినిధులు.. దీనిపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజయవాడతో పాటు విశాఖలో నిర్మించే రెండు మెట్రో ప్రాజెక్ట్ లకు అయ్యే వ్యయంలో 12000 కోట్లు రుణం అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇందులో విశాఖ మెట్రోకు 6100 కోట్లు,విజయవాడ మెట్రోకు 5900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు.ఈ మేరకు మెట్రో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చే బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్ ఎండీ సంప్రదింపులు జరుపుతున్నారు.త్వరలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో విదేశీ బ్యాంకుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్ట్ ఏర్పాటుకు వేగంగా ముందుకు వెళ్తున్న ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఈ మేరకు రుణసేకరణ ప్రక్రియను ముమ్మరం చేస్తోంది. దీనిపై క్లారిటీ వస్తే ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి వేగంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంలో ఊరట

న్యూఢిల్లీ, **మే 14:** ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ వద్ద ప్రైవేటు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న కేసులో జీవన్ రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మొయినాబాద్ భూ వ్యవహారంలో జీవన్ రెడ్డి పిటిషన్ కొట్టేసి, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని



తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో జీవన్ రెడ్డి సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (బుధవారం) సుప్రీంలో విచారణ జరిగింది.ఈ వ్యవహారంలో తన కుటుంబ సభ్యులకు బెయిల్ మంజూరు చేశారని కోర్టుకు జీవన్ రెడ్డి న్యాయవాది చెప్పారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ పార్థివాలా ధర్మాసనం తుది ఉత్తర్వులు ఇచ్చింది. ఒకవేళ దర్యాప్తునకు సహరించకపోతే విచారణాధికారులు తగిన చర్యలు తీసుకునే వెసులుబాటును సుప్రీం కోర్టు కల్పించింది.
కాగా.. మెకిలాలో 114 ఎకరాల భూమి కబ్జా చేశారంటూ ఆయనపై ఆ భూ యజమాని సామ దామోదర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీవన్ రెడ్డిపై మోకిలాతో పాటు చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. జీవన్ రెడ్డి భార్య, తల్లిపై కూడా చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

## శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్ రావు విచారిస్తున్న సీసీఎస్ పోలీసుల విచారణ కొనసాగుతోంది. అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌ను మోసం చేసిన కేసు శ్రవణ్ రావును అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ4గా శ్రవణ్ రావు భార్య స్వాతి రావును చేర్చారు. స్వాతిరావును కూడా సీసీఎస్ పోలీసులు విచారణ చేయనున్నారు. ఇన్ రథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిట్ డైరెక్టర్ అని చెప్పి శ్రవణ్ రావు మోసం చేశారు. ముడి ఇనుము సరఫరా చేసేందుకు అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. టన్నుకు రూ. 300 లాభం వస్తుందని చెప్పి రూ. 6.5 కోట్లు వసూలు చేసి.. మోసం చేసినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. ఈ కేసులో భర్త శ్రవణ్ రావుతో కలిసి భార్య స్వాతి రావు మోసం చేసినట్లు నిర్ధారించారు.కాగా బెంగళూరులోని తన కంపెనీ నుంచి ఇనుప ఖనిజం కొనుగోలు చేస్తే అధిక లాభాలు ఇస్తానని నమ్మించిన శ్రవణ్‌రావు.. హైదరాబాద్‌లోని అఖండ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీకి రూ.6.5 కోట్లు టోపీ పెట్టాడు. ఈ కేసులో మంగళవారం శ్రవణ్‌రావును విచారించిన సీసీఎస్ పోలీసులు, ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని మిథిలా నగర్‌లో ఉన్న అఖండ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ ప్రధాన కార్యాలయానికి ఇన్‌రిథ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న శ్రవణ్ రావు 2022 జూన్‌లో వెళ్లారు. అక్కడ అఖండ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణను కలిశారు. బెంగళూరులోని సండూరులో ఉన్న ఎకోర్ ఇండస్ట్రీస్ తన ఆధీనంలోనే ఉందని, దానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు బురిడీ కొట్టించారు. ఎకోర్ ఇండస్ట్రీస్ నుంచి ఇనుప ఖనిజం (ముడి ఇనుము) కొనుగోలు చేస్తే టన్నుకు రూ.300 లాభం ఉంటుందని నమ్మబలికారు. శ్రవణ్ మాటలు నమ్మిన అఖండ సంస్థ.. విడతల వారీగా రూ. కోట్ల విలువైన ఖనిజాన్ని కొనుగోలు చేసింది. తన అకౌంటెంట్ ద్వారా మెయిల్ చేయించి అఖండ నుంచి రూ. 6.5 కోట్ల పై చిలుకు డబ్బును తన ఖాతాలకు మళ్లించుకున్నారు. ఆ తర్వాత సరుకు సరఫరా చేయలేదు. దీనిపై 2024 జూలైలో అఖండ సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా.. శ్రవణ్‌రావుతో పాటు ఎకోర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్రవణ్‌రావు అనుచరుడు వేదమూర్తితో కలిసి అఖండ సంస్థకు రూ. 6.5 కోట్లకు పైగా టోపీ పెట్టినట్లు గుర్తించారు.

## అమ్మాయితో అసభ్య వీడియోలు అందుకే పాకిస్తాన్ దౌత్యవేత్త ఎస్కేప్



**బంగ్లాదేశ్:**బంగ్లాదేశ్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ తీవ్రమైన హనీట్రాప్ వివాదంలో చిక్కుకున్నారు. ఓ బంగ్లాదేశీ యువతితో ఆయనకు సంబం ధించిన వీడియోలు, ఫొటోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పాక్ విదేశాంగ శాఖ ఆయన్ను సెలవుపై వెనక్కి పిలిపించినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.వివాదంలో చిక్కుకున్న అహ్మద్ మరూఫ్ మే 11వ తేదీనే ఢాకా నుంచి దుబాయ్ మీదుగా ఇస్లామాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఆయన సెలవుపై వెళ్లినట్లు పాకిస్థాన్ హైకమిషన్ బంగ్లాదేశ్ విదేశాంగ శాఖకు అధికారికంగా సమాచారం ఇచ్చినా, ఎందుకు వెళ్లారు, ఎంతకాలం సెలవులో ఉంటారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. మరోవైపు, పాక్ విదేశాంగ శాఖ సైతం దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం. మరూఫ్ స్థానంలో పాక్ డిప్యూటీ హైకమిషనర్ ఆసిఫ్ తాత్కాలికంగా హైకమిషనర్ బాధ్యతలు చేపట్టారు.–అసలేం జరిగింది?ఇటీవల కాలంలో సయ్యద్ అహ్మద్ మరూఫ్‌కు సంబంధించిన కొన్ని సన్నిహిత వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఓ బంగ్లాదేశీ యువతితో ఆయన అసభ్యకరంగా ఉన్న దృశ్యాలు అందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆయన హనీట్రాప్‌లో చిక్కుకున్నారనే ప్రచారం బలంగా జరుగుతోంది. పాక్ దౌత్యవేత్తగా ఉన్న మరూఫ్ ఏదైనా సున్నితమైన నిఘా సమాచారాన్ని ఆ యువతితో పంచుకుని ఉంటారనే తీవ్ర అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.–పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిభారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇతర దేశాల సాయం కోసం పాకిస్థాన్ ప్రయత్నిస్తున్న కీలక సమయంలో ఇలాంటి ఘటనలు ఆ దేశ ప్రతిష్టను మరింత దెబ్బతీస్తున్నాయి. ఇప్పటికే, గూఢచర్య ఆరోపణలపై దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారి ఒకరిని భారత్ బహిష్కరించి, అవాంఛిత వ్యక్తి (పర్సనా నాన్‌గ్రేటా)గా ప్రకటించి దేశం విడిచి వెళ్లాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో తమ హైకమిషనర్ హనీట్రాప్ వివాదంలో చిక్కుకోవడం పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారింది. ఈ మొత్తం వ్యవహారంపై పాకిస్థాన్ అంతర్గతంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## గోదావరి నది కాలుష్యం ప్రాణాలకు ప్రమాదం



**గోదావరి:**భారతదేశంలో రెండో అతిపెద్ద నది,దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలకు జీవనాడి అయిన గోదావరి నది కాలుష్యం బారిన పడుతోంది.ఈ ప్రభావం తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనం పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు నదిలోకి చేరి జలచరాల జీవనానికి మరియు మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించింది.తెలంగాణలో ఆందోళనకర స్థాయికి కాలుష్యంతెలంగాణలోని గోదావరి తీర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్,ఖమ్మం జిల్లాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంది. ఈ ప్రాంతాల్లోని కర్మాగారాలు, ప్రభుత్వ రంగ సంస్థలు శుద్ధి చేయని వ్యర్థాలను నేరుగా నదిలోకి విడుదల చేస్తున్నాయి.ఇది బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను పెంచుతోంది. భద్రాచలంలో ఈ కాలుష్య సమస్య స్పష్టంగా కనిపిస్తోంది.ఇక్కడ రసాయన మరియు మురుగునీటి కాలుష్యం కారణంగా నది నీరు తరచుగా నల్లగా మారి దుర్వాసన వస్తోంది.పట్టణీకరణ మరియు నదీతీరాలను ఆక్రమించడం కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి.నది పరీవాహక ప్రాంతమంతా అటవీ నిర్మూలన జరగడం కూడా దీనికి తోడైంది. దీని ప్రధాన ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. భారీగా పేరుకుపోయిన పూడిక మరియు నీటి నాణ్యత తగ్గడం జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నదిపై ఆధారపడి జీవిస్తున్న అనేక గ్రామాల ప్రజలు చర్మ సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు పెరిగాయని చెబుతున్నారు.కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం పటిష్టంగా లేకపోవడంతో అవి యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయి. పదేపదే హెచ్చరికలు చేసినప్పటికీ, అవి చట్టవిరుద్ధంగా వ్యర్థాలను నదిలోకి విడుదల చేయడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

మహారాష్ట్రలో సేంద్రీయ వ్యర్థాలు, భారీ లోహాల కాలుష్యంనది ఎగువ భాగంలో ఉన్న మహారాష్ట్రలో, నాసిక్ నుండి పైఠాన్ వరకు సుమారు 300 కిలోమీటర్ల మేర ఇటీవల జరిగిన అంచనాలలో అత్యధిక స్థాయి సేంద్రీయ కాలుష్యం నమోదైంది.

## కాంగ్రెస్ ఇంచార్జ్ హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్



**అనంతపురం :**కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్, ఎమ్మార్పీఎస్ రాయల సీమ అధ్య క్షుడు... లక్ష్మీనారాయణ దారుణ హత్య వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ శివారులో రైల్వే బ్రిడ్జి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. గుంతకల్ నుంచి చిప్పగిరికి లక్ష్మీనారాయణ వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను హత్య చేశారు. మొదట లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనాన్ని టిప్పర్‌తో ఢీ కొట్టి.. ఆ తర్వాత కారులో చిక్కుకున్న వారిపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.అయితే తీవ్రగాయాలైన లక్ష్మీనారాయణను వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. అంతే కాకుండా ఈ ఘటనలో జరిగేటప్పుడు కారులో ఉన్న ఆయన కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. గత నెల 27వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. అయితే వారిలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ కూడా అరెస్ట్ కావడం హాట్ టాపిక్ గా మారింది.లక్ష్మీనారాయణ హత్యకేసులో గుంతకల్ కి చెందిన గౌసియా అనే మహిళతోపాటు మరికొందరిని ఇప్పటికే అరెస్ట్ చేశారు పోలీసులు. గౌసియా ఇచ్చిన సమాచారంతోనే గుమ్మనూరు నారాయణను కూడా అరెస్ట్ చేశారు. హత్యకు వాడిన టిప్పర్ కొనుగోలుకు నారాయణ రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేసినట్టు అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా తెలిపారు. అంతే కాకుండా హత్య జరిగిన తర్వాత కూడా మరో లక్ష రూపాయలు ఇచ్చారని వివరించారు.ఈ క్రమం లోనే ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్టు స్పష్టం చేశారు. అలానే గుమ్మనూరు నారాయణ ఇంట్లో సీసీ టీవీ ఫుటేజీని సైతం స్వాధీనం చేసుకున్నారు. దీంతో గుమ్మనూరు జయరాంపై సైతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో తనపై, తన తమ్ముడిపై వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని.. తప్పు ఉంటే సరిదిద్దుకుంటా కానీ లేదంటే తాటతీస్తా అంటూ మీడియా ప్రతినిధులు హెచ్చరించారు. రైలు పట్టాలపై పడుకోబెడతానని వారిని ఆయన హెచ్చరించారు. దాంతో అప్పుడు ఆ వ్యాఖ్యలు వైరల్ కావడంతో టీడీపీ అదిష్టానం సైతం సీరియస్ అయ్యింది.

## హైడ్రా అధికారుల తీరుతో ఇళ్లలోకి నీళ్లు..




**హైదరాబాద్:** నల్లచెరువు సుందరీకరణ పేరుతో మందస్తు ప్రణాళిక లేకుండా చేస్తున్న పనులతోనే వరదనీరు ఇళ్లలోకి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావుతో కలిసి నల్లచెరువుకు అనుకుని ఉన్న కాలనీల్లో పర్యటించారు. అకాల వర్షంతో ఇళ్లలోకి నీరు చేరుకుందని కాలనీవాసులు తమ గొడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైడ్రా అధికారుల తీరుతోనే ఇళ్లలోకి నీరు చేరుతుందన్నారు. చెరువులో మట్టి పోయడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందన్నారు. వెంటనే జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యరావు, శ్రీకర్‌రావు, నాగరాజు, శంకర్‌రెడ్డి విశాల్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.నిరంతరం ప్రజల సమస్యలపై గళమెత్తుతున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతరావు, బీజేపీ కార్యవర సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఉరుకునేది లేదన్నారు.

## భారత్‌ను సొంతిల్లుగా భావించిన రష్యన్ మహిళ జవాన్ల త్యాగానికి సెల్యూట్



**న్యూఢిల్లీ :**భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నడుమ, ఒక రష్యన్ మహిళ చేసిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. హర్యానాలోని గురుగ్రామ్‌లో నివసిస్తున్న రష్యన్ మహిళ పోలినా అగర్వాల్ భారత సైన్యం పట్ల తనకున్న కృతజ్ఞతను వ్యక్తం చేశారు. భారత్‌ను తన సొంత ఇల్లుగా అభివర్ణించారు. ఆమె ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది క్షణాల్లో లక్షలాది మంది హృదయాలను తాకింది.పోలినా అగర్వాల్ భారతీయ జవాన్ల ధైర్యాన్ని, దేశ రక్షణ పట్ల వారి అంకితభావాన్ని ఎంతగానో ప్రశంసించారు. తన భావోద్వేగపూరిత సందేశంలో ఆమె ఇలా అన్నారు, "భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వార్తలు విన్న వెంటనే నా రష్యన్ బామ్మ నన్ను వెంటనే ఇంటికి తిరిగి రమ్మని చెప్పింది. దానికి నేను సమాధానమిచ్చాను, ఏ ఇల్లు? నేను ఇప్పుడే భారతదేశంలో నా ఇంట్లోనే ఉన్నాను." అని తెలిపారట.ఆమె ఇంకా మాట్లాడుతూ.. "భారతీయ సైన్యం వద్ద అత్యాధునిక ఆయుధాలు, రక్షణ వ్యవస్థలు ఉన్నాయి, వాటిని స్వయంగా రష్యానే సరఫరా చేసింది. దేశంలోకి చొరబడటానికి ప్రయత్నించే డ్రోన్‌లు, జెట్‌లు లేదా ఏదైనా ఎగిరే వస్తువులను ఎదుర్కొనే అంత ఇవి చాలా శక్తివంతమైనవి" అని అన్నారు.భారతీయ సైనికుల నిస్వార్థ సేవను కూడా ఆమె కొనియాడారు. "వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని కాపాడుతున్నారు కాబట్టే మనం రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నాం. సరిహద్దుల్లో ఏమి జరుగుతుందో మనకు తెలియదు కూడా" అని పోలినా అగర్వాల్ అన్నారు.భారతీయ సైనికుల అంకితభావానికి తాను ఎంతో రుణపడి ఉన్నానన్నారు. ఆమె వీడియోను లక్షన్నర మందికి పైగా వీక్షించగా, ఆమె హృదయానికి హత్తుకునే సందేశానికి నెటిజన్లు ఫిదా అయ్యారు. ఈ వీడియోపై నెటిజన్లు తమ స్పందనలను తెలియజేస్తున్నారు. ఒక యూజర్ కామెంట్ చేస్తూ.. "మా ధైర్యవంతులైన జవాన్లకు వందనం" అని అన్నారు. మరొక యూజర్, "మరో దేశానికి చెందిన వ్యక్తి మన సాయుధ బలగాల పట్ల ఇంత ప్రేమ, రాశారు.

## ఆకాశంలో లవ్ మెసేజ్లు డ్రోన్‌లతో పెళ్లిళ్లు యూఏఈలో కొత్త ట్రెండ్



**దుబాయ్ :**డ్రోన్‌లంటే ఎవరికైనా వెంటనే గుర్తుకు వచ్చేది యుద్ధభూమి లేదా సీక్రెట్ మిషన్లే. కానీ, ఇప్పుడు ఈ డ్రోన్‌లు పెళ్లిళ్ల అలంకరణలో భాగమవుతున్నాయి. ఆయుధాలు మోసే డ్రోన్లు ఇప్పుడు పెళ్లి వేడుకల్లో లవ్ మెసేజ్లు పంపుతున్నాయి. ముఖ్యంగా యూఏఈ వంటి దేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగులకు విపరీతమైన క్రేజ్ ఉండడంతో ఆకాశంలో గుండె ఆకారాలు, జంటల పేర్లు రాసే డ్రోన్ షోలు విరివిగా ఉపయోగిస్తున్నారు.గత వారం దుబాయ్‌లో జరిగిన ఒక పెళ్లిలో అతిథులు ఇలాంటి దృశ్యాన్నే చూశారు. రాత్రి చీకటిలో 200 డ్రోన్‌లు ఒకేసారి ఎగిరి, పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు పేర్లు రాసిన ఒక పెద్ద లవ్ షేప్ క్రియేట్ చేశాయి. ఈ దృశ్యం పెళ్లిళ్లలో డ్రోన్ షోలు కేవలం ఎక్స్ ట్రా అట్రాక్షన్ కాదని, మెయిన్ అట్రాక్షన్ గా మారిపోయాయని స్పష్టం చేసింది. కార్పొరేట్ ఈవెంట్లు కాదు.. పెళ్లిళ్లలోనూ డ్రోన్ షోల హవా!ఇంతకు ముందు డ్రోన్ షోలను పెద్ద ప్రభుత్వ లేదా కార్పొరేట్ ఈవెంట్లలో మాత్రమే ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు జంటలు కూడా తమ పెళ్లిని స్పెషల్ గా ఎప్పటికీ గుర్తుండి పోయే విధంగా వీటిని ఎంచుకుంటున్నారు. తమ పెళ్లిలో ఇది ఒక హైలైటెడ్ మూమెంట్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. బాటిల్‌ల్యాబ్ డైనమిక్స్ సహ వ్యవస్థాపకురాలు, ఎండి సరితా అహ్లావత్ మాట్లాడుతూ.. తమ కంపెనీ భారతదేశంలోని వివిధ నగరాల్లో ఇప్పటివరకు 100 కంటే ఎక్కువ వెడ్డింగ్ డ్రోన్ షోలు నిర్వహించిందని తెలిపారు. ఇప్పుడు ఈ డిమాండ్ యూఏఈలోని డెస్టినేషన్ వెడ్డింగ్ స్పాట్‌లైన దుబాయ్, అబుధాబిలో కూడా వేగంగా పెరుగుతోంది.అంబానీ పెళ్లితో పెరిగిన క్రేజ్‌సరితా కంపెనీ అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీ-వెడ్డింగ్‌లో 5500 డ్రోన్‌లతో షో నిర్వహించిన తర్వాత ఈ ట్రెండ్‌కు ఊపునిచ్చింది. అది భారతదేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో , ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అప్పటి నుంచి ప్రజలు తమ పెళ్లిల్లో దీన్ని చేర్చడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు.ధర, అనుమతులే అడ్డంకిఅయితే, ఈ ట్రెండ్ ఇంకా అందరికీ అందుబాటులో లేదు. దుబాయ్ వెడ్డింగ్ ఇండస్ట్రీ నిపుణురాలు రియాన్నన్ డౌనీ-హర్ట్ మాట్లాడుతూ.. డ్రోన్ షో ఇప్పటికీ ఖరీదైన వ్యవహారం అని అన్నారు. అంతేకాకుండా యూఏఈలో దీనిని నిర్వహించడానికి ప్రత్యేక అనుమతులు, భద్రతా అనుమతులు, నిపుణులైన ఆపరేటర్లు అవసరం. బాటిల్‌ల్యాబ్ డైనమిక్స్ ఇప్పుడు చిన్న స్థాయిలో కూడా డ్రోన్ షోలను అందుబాటులోకి తెస్తోంది. 300-400 డ్రోన్‌లతో చేసే షో కూడా చాలా అందంగా ఉంటుందని సమాచారం. దీని ఖర్చు ఇప్పుడు ఖరీదైన బాణసంచా లేదా హై-ఎండ్ పెర్ఫార్మెన్స్‌తో సమానంగా ఉంది. అంటే ఇకపై ఇది కేవలం బిలియనీర్లకు మాత్రమే పరిమితం కాదు.. డ్రోన్ షో కామన్ పీపుల్ పెళ్లిలో కూడా సాధారణంగా అయిపోయాయి. టెక్నాలజీతో భావోద్వేగాలను జోడించే ఈ ట్రెండ్ యూఏఈలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

# పాక్ కు షాక్ బలూచిస్తాన్ ఇక స్వతంత్ర రాజ్యం




**న్యూఢిల్లీ :**ఊహించిన పరిణామం చోటుచేసుకుంది. పాకిస్తాన్ ఎప్పటి నుంచో భయపడినది నిజమైంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం గా అవతరించింది. బలూచిస్తాన్ సైన్యం ఈ మేరకు ఒక కీలక ప్రకటన విడుదల చేసింది.దశాబ్దాలుగా బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా చూడాలని అక్కడి తిరుగుబాటు దళాలు అవిశ్రాంతంగా పోరాడుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వానికి నిద్రలేని రాత్రులు గడిపేలా చేశాయి. తమ పోరాటంతో పాకిస్తాన్ సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేశాయి. బలూచిస్తాన్ దళాల నుంచి తమను కాపాడుకోవడానికి పాకిస్తాన్ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ దళాలు మాత్రం వెనకడుగు వేయలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలించాయి. అత్యాధునిక ఆయుధాలతో దాడులు చేస్తూ పాకిస్తాన్ సైన్యానికి నరకం చూపించాయి.ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలను అవకాశంగా తీసుకున్న బలూచిస్తాన్ తిరుగుబాటు దళాలు, పాకిస్తాన్ సైన్యంపై మరింతగా విరుచుకుపడ్డాయి. వందలాది మంది పాకిస్తాన్ సైనికులను మట్టుబెట్టి తమ సత్తా చాటాయి. ఇతర దేశాల మద్దతుతో పాకిస్తాన్‌కు కష్టాలు తెచ్చిపెట్టాయి. దీంతో పాకిస్తాన్ తన సైన్యాన్ని వెనక్కి పిలిపించుకోక తప్పలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగా అవతరించింది. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించడంతో బలూచిస్తాన్ దళాలు సంబరాలు చేసుకుంటున్నాయి.

బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన:"ఇది ఎన్నో సంవత్సరాల పోరాటం. లెక్కలేనన్ని త్యాగాల ఫలితంగా వచ్చిన గుర్తింపు ఇది. మేము సాధించిన స్వేచ్ఛ అమూల్యమైనది. ఈ స్వాతంత్ర్యం మాటల్లో వర్ణించలేనిది. ఇది మా యోధుల త్యాగాల ఫలితం. నిస్సందేహంగా మేము మమ్మల్ని గొప్పగా పాలించుకుంటాం. అద్భుతంగా అభివృద్ధి చేసుకుంటాం. ప్రపంచం మమ్మల్ని ఆశ్చర్యంగా చూసేలా అడుగులు వేస్తాం" అని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది.పాకిస్తాన్ నుంచి విడిపోయి తాము స్వతంత్ర దేశంగా ఏర్పడ్డామని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. అంతేకాకుండా, క్వెట్టా నగరంలో కొత్త పార్లమెంట్ భవనం యొక్క ఫోటోలను, జాతీయ చిహ్నాన్ని, జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విడుదల చేసింది. భారత్‌తో సహా ఇతర దేశాలలో తమ రాయబార కార్యాలయాలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వెల్లడించింది. పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామని, ఆ పోరాటం ఇప్పుడు నిజమైన రూపం దాల్చిందని బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేర్కొంది. "ఇది మా పోరాటానికి దక్కిన విజయం. మా త్యాగాలకు లభించిన గౌరవం. ఇదంతా ఇప్పుడు నిజంగా జరుగుతోంది. ఇంతకంటే గొప్ప ఆనందం మరొకటి ఉండదు" అని బలూచిస్తాన్ ఆర్మీ భావిస్తోంది.

# సీజేఐ గా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణం..



**న్యూఢిల్లీ :**భారత సర్వోన్నత న్యాయస్థానం 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ మహోన్నత ఘట్టానికి ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు , హైకోర్టుల న్యాయమూర్తులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన సీజేఐకి అభినందనలు తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తి పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే, ఆయన మొదటి బౌద్ధ ప్రధాన న్యాయమూర్తి కూడా. ఆయన నియామకం భారత న్యాయవ్యవస్థలో సమ్మిళితత్వాన్ని ప్రతిబింబిస్తుంది.– సుదీర్ఘ అనుభవం కలిగిన న్యాయమూర్తి:

1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్, 1985 మార్చి 16న న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. బాంబే హైకోర్టులో ప్రాక్టీస్ చేసిన ఆయన, రాజ్యాంగ, పరిపాలన చట్టాలు, సివిల్, క్రిమినల్ చట్టాలు వంటి పలు రంగాల్లో నైపుణ్యం సాధించారు. నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లు, అమరావతి విశ్వవిద్యాలయం వంటి అనేక సంస్థలకు ఆయన స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్, 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. బాంబే హైకోర్టులోని ముంబై ప్రధాన ధర్మాసనంతోపాటు, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ బెంచ్‌లలో ఆయన సేవలందించారు.– సుప్రీంకోర్టులో కీలక పాత్ర:2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్, గత ఆరేళ్లలో అనేక కీలక కేసులను విచారించిన ధర్మాసనాల్లో భాగమయ్యారు. సుమారు 700 ధర్మాసనాల్లో పాలుపంచుకున్న ఆయన, రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా పలు చారిత్రాత్మక తీర్పులను వెలువరించారు.

– ముఖ్యమైన తీర్పులలో భాగస్వామ్యం:జస్టిస్ గవాయ్ భాగస్వామ్యం వహించిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇవీ ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం.ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని కొట్టివేసిన ధర్మాసనం. 2016 పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన ధర్మాసనం."బుల్డోజర్ జస్టిస్"పై కీలక వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం.

షెడ్యూల్డ్ కులాల ఉప-వర్గీకరణకు సంబంధించిన తీర్పు.ఈ తీర్పులు దేశ న్యాయవ్యవస్థపై – సామాజిక అంశాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి.– ఆరు నెలల పదవీకాలం:జస్టిస్ బీఆర్ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా సుమారు ఆరు నెలల పాటు కొనసాగుతారు. ఆయన 2025 నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. ఈ స్వల్ప పదవీకాలంలో ఆయన న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న పెండింగ్ కేసుల సమస్యతోపాటు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించే అవకాశం ఉంది.–గొప్ప వారసత్వం: జస్టిస్ గవాయ్ తండ్రి, దివంగత ఆర్.ఎస్. గవాయ్, ప్రముఖ అంబేద్కర్ అనుచరుడు.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (గవాయ్) నాయకుడు. ఆయన బీహార్, కేరళ , సిక్కిం రాష్ట్రాలకు గవర్నర్‌గా కూడా సేవలందించారు. జస్టిస్ గవాయ్ తన తండ్రి, డాక్టర్ బీఆర్ సమానత్వం కోసం కట్టుబడి ఉన్నారు.

## పాకిస్థాన్‌లో హిందూ మహిళ సంచలనం ప్రస్తుతం అంతా ఆమెకు సెల్యూట్ చేస్తున్నారు



**న్యూఢిల్లీ :**పాకిస్థాన్‌కు చెందిన ఒక హిందూ మహిళ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌కు చెందిన కషిష్ చౌదరి బలూచిస్తాన్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియామకం అయ్యాయి. కేవలం 25 ఏళ్ల వయస్సులో కషిష్, అల్లకల్లోలమైన ప్రావిన్స్‌లో ఇంత పెద్ద బాధ్యతను స్వీకరించిన పాకిస్థానీ హిందువుల మైనారిటీ కమ్యూనిటీకి చెందిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు.

చాగై జిల్లాలోని నోష్కి పట్టణానికి చెందిన కషిష్ ఈ ఘనత సాధించి చరిత్ర పుటల్లోకి ఎక్కారు. ఆమె బలూచిస్తాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు. దేశంలోని మైనారిటీ కమ్యూనిటీలకు ఆశాకిరణం కూడా. ఆమె ఈ విజయం సాధించిన తర్వాత ప్రతి ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు.సమా న్యూస్‌తో ఆమె మాట్లాడుతూ.. కషిష్ చౌదరి ఈ విజయాన్ని సాధించడానికి తాను మూడు సంవత్సరాలు అవిరామంగా చదవాల్సి వచ్చిందని, ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు ప్రిపేర్ అయ్యేదానినని చెప్పారు. "క్రమశిక్షణ, సమాజానికి సహకరించాలనే కోరిక ఈ ప్రయాణంలో నన్ను ముందుకు నడిపించాయి" అని ఆమె చెప్పుకొచ్చారు.కషిష్ చౌదరి తండ్రి గిరిధారి లాల్ మీడియా ముందు తన కుమార్తె గురించి గర్వంగా మాట్లాడారు. "నా కుమార్తె తన కృషి, నిబద్ధత కారణంగా అసిస్టెంట్ కమిషనర్‌గా ఎదిగినందుకు నేను చాలా గర్వపడుతున్నాను" అని ఆమె తండ్రి అన్నారు.

కషిష్ చౌదరి, ఆమె తండ్రి క్వెట్టాలో బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీని కలిశారు. అక్కడ కషిష్ మహిళలు, మైనారిటీల సాధికారత, ప్రావిన్స్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. కషిష్ దేశానికి, బలూచిస్తాన్‌కు గర్వకారణమని సీఎం బుగ్తీ అన్నారు. పీటీఐ ప్రకారం.. పాకిస్తాన్ లో పురుషాధిక్య ప్రాంతాలలో అనేక అడ్డంకులను అధిగమించి విజయం మహిళల్లో కషిష్ ఒకరు.



# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్?..

## • చరిత్ర సృష్టించిన జడేజా

టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నయా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ క్రికెట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో టాప్ పొజిషన్? పదిలం చేసుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 400 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు.ఈ క్రమంలోనే జడేజా టెస్టు చరిత్రలోనే అరుదైన రికార్డ్ సాధించాడు. టెస్టు ర్యాంకింగ్స్?లో? ఆల్?రౌండర్ విభాగంలో అత్యధిక రోజులు టాప్ ప్లేస్?లో ఉన్న ప్లేయర్?గా ఘనత సాధించాడు. గత 1151 రోజుల నుంచి జడేజానే టెస్టు ఆల్?రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు చరిత్రలో టాప్? ప్లేస్?లో కొనసాగడం ఇదే అత్యధికం. కాగా, 2022లో రవీంద్ర జడేజా టెస్టు ఆల్?రౌండర్ల లిస్ట్?లో అగ్ర స్థానంలోకి దూసుకొచ్చాడు. అప్పుడు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జేసన్ హెూల్డర్?ను వెనక్కినెట్టి జడ్డూ టాప్?లో స్థిరపడ్డాడు. అప్పట్నుంచి మూడేళ్లకుపైగా ఆ స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. గతేడాది అద్భుతమైన గణాంకాలతో జడ్డూ ఆకట్టుకున్నాడు. 2024లో 29.27 యావరేజ్?తో 527 పరుగులు బాదాడు. అలాగే బౌలింగ్?లోనూ రాణించిన జడేజా 24.29 సగటుతో 48 వికెట్లు నేలకూల్చాడు. 2024 ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్?లో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టులో భారత్ నుంచి యశస్వీ జైస్వాల్, జడేజా, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురికే చోటు దక్కింది.2012లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా టీమ్‌ఇండియాకు ఇప్పటిదాకా 80 మ్యాచ్?ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా భారత్ పిచ్?లపై బంతిని గింగిరాలు తిప్పుతూ ప్రత్యర్థుల వికెట్లు నేలకూల్చుతాడు. ఇప్పటివరకు జడ్డూ 3370 పరుగులు బాదాడు. ఇందులో 4 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అటు బంతితోనూ అదరగొట్టి 323 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో మూడుసార్లు 10 వికెట్లు, 15సార్లు 5 వికెట్లు ప్రదర్శనలు ఉన్నాయి.

# రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల జీతాల్లో కోత పెడుతుందా?




భారత క్రికెట్ జట్టులోని ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. టీమిండియా కెప్టెన్లుగా సేవలు అందించిన ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి తప్పుకున్నారు. అంటే వారు టీ20, టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించరు. కేవలం వన్డేల్లో మాత్రమే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారు. దాంతో వారిద్దరికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీ మారుతుందా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను %బా%ం కేటగిరీలో ఉన్నారు. ఇప్పుడు వారు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కేవలం వన్డేల్లో మాత్రమే అడతారు. అలాంటప్పుడు బీసీసీఐ వారిద్దరి జీతాలను తగ్గిస్తుందా లేదా అని వారి అభిమానులు ఆలోచిస్తున్నారు. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా విరాట్ కోహ్లీ, రోహిత్ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీపై పెద్ద అప్‌డేట్ ఇచ్చారు. బీసీసీఐ కార్యదర్శి మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోని %బా%ం కేటగిరీలోనే ఉంటారని చెప్పారు. ఇప్పుడు వారి జీతాలలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమవుతోంది. వారిద్దరికీ బీసీసీఐ ఏడాదికి ఏడు కోట్ల రూపాయలు ఇస్తుంది. తరువాత కాంట్రాక్ట్ ఇచ్చే సమయంలో వారి కాంట్రాక్ట్ మారే అవకాశం ఉంది. కనీసం 3 టెస్ట్‌లు, 8 వన్డేలు లేదా 10 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఒక సంవత్సరంలో ఆడిన ఆటగాళ్లను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చేర్చుతుంది. ఒక ఆటగాడు టెస్ట్ ఆడకపోయినా, వన్డే, టీ20 ఆడితే, అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చేర్చుతారు.

# బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం?




రోహిత్ శర్మ భారతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ కూడా అదే బాటలో పయనించి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. భారతీయ క్రికెట్ జట్టులోని ఈ ఇద్దరు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అవ్వడంతో భారతీయ క్రికెట్ బోర్డుకు అతి పెద్ద సవాల్‌గా మారింది. వారి తర్వాత ఆటగాళ్లను భర్తీ చేసుకోవడంతోపాటు కెప్టెన్‌ను నియమించడం కూడా టఫ్ టాస్క్ అని చెప్పాలి. ఇప్పుడు జట్టు నాయకత్వాన్ని ఎవరికి అప్పగించాలి అనే చర్చ అటు బోర్డులో ఇటు సోషల్ మీడియా, మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో నడుస్తోంది. అలాంటి సమయంలో భారతీయ క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పేరు ఎక్కువగా వినిపిస్తోంది.జస్ప్రీత్ బుమ్రా ప్రమాదకర బౌలింగ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లలో భయాన్ని రేపుతుంది. బుమ్రా భారతదేశంలో మాత్రమే కాదు, విదేశీ గ్రౌండ్‌పై కూడా అద్భుతమైన బౌలింగ్ చేస్తాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ నుంచి దక్షిణాఫ్రికా వరకు బుమ్రా తన బౌలింగ్‌తో తన సత్తా చాటుకున్నాడు. బుమ్రా వికెట్లు తీయడంతోపాటు రన్స్ ఇవ్వకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేసే జాగ్రత్తలు తీసుకుంటాడు. ప్రత్యర్థి జట్టుకు అతని బంతులను ఆడటం సులభం కాదు. బుమ్రా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచంలోని ఉత్తమ బౌలర్లలో ఒకడు.జస్ప్రీత్ బుమ్రాను భారతీయ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేయడానికి అతని మానసిక స్థితి ఒక పెద్ద కారణం. బుమ్రా కెప్టెన్‌గా ఉంటూ జట్టును చక్కగా నిర్వహిస్తాడు. బుమ్రా 2024 బార్డర్-గావస్కర్ ట్రోఫీ మొదటి మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్సీ చేశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్‌గా 8 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసుకుని ఆస్ట్రేలియాలో తన ముద్ర వేశాడు.జస్ప్రీత్ బుమ్రా చాలావరకు చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపిస్తాడు, కానీ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పోటీ పడే మ్యాచ్‌లలో బుమ్రా అగ్రెసివ్‌నెస్ కూడా కనిపిస్తుంది. విరాట్, రోహిత్ కెప్టెన్సీలో కనిపించే వాడివేడీ బుమ్రా కెప్టెన్సీలో కూడా కనిపించవచ్చు. కానీ ఇంకా బుమ్రా కెప్టెన్ అవ్వడం గురించి బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. టెస్ట్ జట్టు కెప్టెన్ పోటీలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది.బుమ్రాకు తరచూ ఫిట్‌నెస్ ఇష్యూలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇది మైనస్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. సిరీస్ అంతటా నిలకడగా ఆడగల వ్యక్తిని సెలెక్టర్లు నియమించే అవకాశం ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. సెలెక్టర్లు త్వరలోనే నిర్ణయాన్ని ఖరారు చేస్తారని భావిస్తున్నారు,



# మహారాష్ట్ర సీఎంతో రోహిత్ భేటీ

## - రాజకీయాల్లోకి వచ్చే అవకాశం!

టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో మర్యాదపూర్వకంగా కలిశాడు. మంగళవారం ముఖ్యమంత్రి అధికారిక నివాసం 'వర్ష'లో? సీఎంతో రోహిత్? ముచ్చటించాడు. అయితే రోహిత్ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన వారంలోనే ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.సీఎం ఫడణవీస్ క్రికెటర్ హిట్?మ్యాన్?కు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. రోహిత్?ను ఆయన శాలువాతో సత్కరించారు. తర్వాత కాసేపు ఇద్దరు సరదాగా మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడణవీస్ తన అఫీషియల్ ఎక్స్ అకౌంట్?లో పోస్ట్ చేశారు. 'భారత క్రికెటర్ రోహిత్ శర్మను నా అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాను. టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్? ఇచ్చిన సందర్భంగా అతడికి నా అభినందనలు. అలాగే ఫ్యూచర్ కెరీర్?కు ఆల్? ది బెస్ట్' అని ఫడణవీస్ రాసుకొచ్చారు.సీఎంతో రోహిత్ భేటీ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో ఫుల్? వైరల్ అయ్యాయి. టెస్టుల్లోంచి రిటైర్ అయ్యాక వారంలోనే ముఖ్యమంత్రిని కలువడం వల్ల రోహిత్ రాజకీయంలోకి చేరబోతున్నాడా? అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే అలాంటిది ఏమీ లేదని తెలుస్తోంది. ఈ భేటీలో కేవలం రోహిత్ ప్రొఫెషనల్ కెరీర్? గురించి మాట్లాడుకున్నట్లు సమాచారం.

# చాలా అద్భుతం మహారాజా..

- మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి
- రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది
- ఆ తర్వాత మా గురించి ఆలోచించండి
- మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు
- కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి
- రిటైర్మెంట్ కథనాలపై మహ్మద్ షమీ ఆగ్రహం




భారత క్రికెట్ జట్టు త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. కానీ ఐపీఎల్ 2025 కొనసాగుతుండగానే స్టార్ట్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. వారం రోజుల వ్యవధిలో దశాబ్దానికి పైగా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రికెటర్లు టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జూన్ 20న 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. కీలకమైన ఇంగ్లాంట్ టూర్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా మరో స్టార్ క్రికెటర్ సైతం రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరిగింది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ సైతం టెస్టులకు వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకే రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని సోషల్ మీడియాలో పోస్టులు కనిపించాయి. ఇది నిజమని కొన్ని మీడియాలు సైతం పేసర్ షమీ రిటైర్మెంట్ కు సిద్ధమని, ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని వచ్చిన కథనాలపై భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ కోపంగా ఉన్నాడు. తన కెరీర్ నాశనం చేసేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తర్వాత ఇప్పుడు మహ్మద్ షమీ కూడా టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడని ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ గురించి ఒక వెబ్‌సైట్ కథనం రాసింది. సోషల్ మీడియాలోనూ షమీ రిటైర్మెంట్ అంశం తెరమీదకు వచ్చింది. ఆ విషయంపై షమీ స్పందించాడు. అవన్నీ కట్టుకథలేనని, తాను రిటైర్మెంట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ గురించి కనీసం ఆలోచించలేదని.. సోషల్ మీడియాలో తన కోపాన్ని వెళ్లగక్కాడు. తప్పుడు రాతలు రాసి కెరీర్ నాశనం చేయొద్దు అన్నాడు.తన రిటైర్మెంట్ గురించి వచ్చిన వార్త స్క్రీన్‌షాట్‌ను మహ్మద్ షమీ షేర్ చేస్తూ ఇలా రాసుకొచ్చాడు. "చాలా అద్భుతం మహారాజా, మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి. రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది. ఆ తర్వాత మా గురించి ఆలోచించండి. మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు. కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి. సారీ.. నేటి అత్యంత చెత్త కథనం." అని షమీ పేర్కొన్నాడు.ఐపీఎల్ తాజా సీజన్ జూన్ 3న ముగుస్తుంది. కొంచెం గ్యాప్ తీసుకుని భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఇటీవల రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ప్రకటించలేదు. రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. రోహిత్, కోహ్లీల రిటైర్మెంట్ తో జట్టు సమీకరణాలు మారిపోతున్నాయి. అయితే గిల్ పేరును కెప్టెన్‌గా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు మహ్మద్ షమీ సెలెక్ట్ అవుతాడని అంతా భావిస్తున్నారు. కీలక పేసర్ ఆడటం జట్టుకు కలిసి రానుంది. 34 ఏళ్ల మహ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌లాడగా 122 ఇన్నింగ్స్‌లలో 229 వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ 3.30 ఉంది. ఈ ఫార్మాట్‌లో అతను 6 సార్లు 5 వికెట్ల ఇన్నింగ్స్ తో సత్తా చాటాడు.

# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది.

కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.








## ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

## లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్




ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వివాదంలో చిక్కుకున్న 'డీడీ నెక్ట్స్ లెవల్' చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్ట్స్ లెవెల్' వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన 'గోవింద గోవింద' అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.



## బాలీవుడ్ లో కీర్తి సురేష్‌కి మరో బంపర్

కీర్తి సురేష్ అలియాస్ కళావతి -బేబీజాన్- తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపథ్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. %-%సెక్టార్ 36%-% ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు.ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం.

## 'కింగ్‌డమ్' విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కింగ్‌డమ్'. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు 'కింగ్‌డమ్'ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "మా 'కింగ్‌డమ్'ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం" అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060, Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మార్మోగిన హర హర మహాదేవ శంభో శంకర నామాలు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**విశ్వంభర, కోదాడ :** శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఈ కార్యక్రమంలో మొగలాయికోట మాజీ సర్పంచ్ పొరల్ల ఉమా సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోండ్రు వెంకటరత్నం శింగారెడ్డి, నారాయణరెడ్డి ఎస్ అప్పిరెడ్డి, అల్లెబోయిన శివ, నూకల, శీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు



**విశ్వంభర, నాగారం :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే పార్టీలో సముచిత స్థానం, పదవులు దక్కుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజక వర్గ పరిశీలకులు మురళి నాయక్, శత్రు రావు అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఏఐసీసీ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆదేశాలా మేరకు తుంగతుర్తి నియోజకవర్గంలోనీ నాగారం మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మందుల సామేలును తుంగతుర్తి నియోజక వర్గ చరిత్రలోనే 52 వేల ఓట్ల మెజారిటీ, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని 70 వేలపై ఓట్లతో గెలిపించారని తుంగతుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెజారిటీ ఇచ్చారని అన్నారు. 2017 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పార్టీ అన్ని సమయాలలో సముచిత స్థానం కల్పిస్తుంది అని అన్నారు. అనంతరం మండల బ్లాక్, మండల పార్టీ, గ్రామ శాఖ అధ్యక్షుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మహిళా అధ్యక్షురాలు అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జనతారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పానుగంటినరసింహారెడ్డి, షేక్ వలి, మల్లేష్, సోమయ్య, వెంకన్న, మోహన్ రెడ్డి, జయమ్మ, విజయ నరేష్, శ్రీనివాస్ యాదగిరి, వివిధ మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**విశ్వంభర, సిద్దిపేట :** ప్రభుత్వ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థ 3ఏండ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీకాంతరెడ్డి బుధవారంనాడొక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలు, ఇతర నిరాశ్రయులైన పిల్లలు, చిల్డ్రన్ హొం, మహిళా సంస్థ, అక్రమ రవాణా బాధిత, వికలాంగుల బాలికలు డిప్లొమా కోర్సులకు అర్హులని తెలిపారు. సివిల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ అండ్ మాస్ కమ్యూనికేషన్‌కు సంబంధించిన ప్రతీ కోర్సులో 60సీట్లకు గాను మొత్తం 240సీట్లలో 70%సీట్లు అనాధ బాలికలకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. పై కోర్సులకు బాలికలు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. 3శాతం సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్టు తెలిపారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతో పాటు వసతిని కూడా కల్పిస్తామని సూచించారు. దరఖాస్తులకు బోనఫైడ్ సర్టిఫికెట్, టీసీ, టెన్త్ మెమో జతపర్చాలని, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు అవసరం లేదని చెప్పారు. దరఖాస్తు ఫారం కోసం కలెక్టరేట్‌లోని రెండో అంతస్తు, రూమ్ S28 కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈనెల 19వ తేదీ సాయంత్రం 4గంటలలోపు సమర్పించాలని కోరారు. సందేహాలకు 8184988260కు కాల్ చేయాలని సూచించారు.



దివంగత ముగూడం పల్లి శ్రీ రాములు దినదశ కర్మకు టీపీపీసీ రాష్ట్ర కో కన్వీనర్, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై రాములు ఆత్మకు శాంతి కలగాలని ఆశించారు, రాములు కుమారులు శంకర్, కిరణ్, శ్రీనివాస్ లను పరామర్శించారు.
- విశ్వంభర, బాలనగర్

### పండుగ వాతావరణంలో

# తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



**విశ్వంభర, హైదరాబాద్ :** కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కోకన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్. సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన

## సామర్థ్యం పెంపందించుకోవాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్ :** గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అని అడిగి తెలుసుకున్నారు . ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్ కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించలేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష, గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏసీజీ శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్ర శేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రహదారి ప్రమాదాల నియంత్రణకు

## ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**విశ్వంభర, కోదాడ :** రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలువాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

## 64 మంది కానిస్టేబుళ్ల బదిలీలు

- ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ




**విశ్వంభర, సూర్యాపేట :** జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న 64 మంది కానిస్టేబుల్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి కోరిన చోటుకు బదిలీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో పోలీస్ యూనిఫాంకు సమాజంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నది, ప్రజల దృష్టి మనపై ఉంటుంది, ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేయాలి అన్నారు, సమాజ రక్షణ, పౌరుల రక్షణ మన ప్రధాన విధి, గురుతరమైన బాధ్యతగా అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది కష్టపడి పని చేస్తారు అని పేరు ఉన్నది ఆ పేరును, పోలీసు శాఖ గౌరవాన్ని, యూనిఫాం గౌరవాన్ని కాపాడుతూ పని చేయాలి. మీరు కష్టపడి పని చేయాలని కోరుతున్నాను అన్నారు. తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. అదనపు ఎస్పి కోరుకున్న పోలీస్ స్టేషన్ కు పోస్టింగ్ ఇచ్చినందున అధికారుల అంచనాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. పోలీసు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బందికి అందరికీ అనుకూలంగా బదిలీ చేశారు అని ఎస్పిగారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషన రావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, ఆర్ఎస్ఐ మహేష్, సిబ్బంది ఉన్నారు.




సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిద్దేంద్రా అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి దేవసేన ( జర్నలిస్ట్) ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో పలువురికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల్ హాజరయ్యారు.
- విశ్వంభర, హైదరాబాద్

## బుద్ధుడు అంటే...ఎవరు..?

బుద్ధుడు...ఒక శాంతి దూత...
బుద్ధుడు...ఒక త్యాగధనుడు
బుద్ధుడు...ఒక జ్ఞాన సూర్యుడు
బుద్ధుడు...ఒక అహింసా శిఖరం

బుద్ధుడు...ఒక సమతావాది
బుద్ధుడు...ఒక సంఘసంస్కర్త
బుద్ధుడు...ఒక తథాగతుడు
బుద్ధుడు...ఒక తాత్వికుడు తపస్వి

బుద్ధుడు...ఒక సత్య శోధకుడు
బుద్ధుడు...ఒక నిత్య బోధకుడు
బుద్ధుడు...ఒక బౌద్ధమత సృష్టికర్త
బుద్ధుడు...ఒక సిద్ధాంత శిల్పాకారుడు

బుద్ధుడు...ఒక ప్రేమా మయుడు
బుద్ధుడు...ఒక కరుణా మయుడు
బుద్ధుడు...ఒక సమతా రథ సారథి
బుద్ధుడు...ఒక సనాతన ధర్మ విరోధి

బుద్ధుడు...ఒక సమ సమాజ నిర్మాత
బుద్ధుడు...ఒక గొప్ప తపోసంపన్నుడు

బుద్ధుడు...ఒక రాజ ఒక రాజయోగి
బుద్ధుడు...ఒక సంసారి ఒక సన్యాసి
బుద్ధుడు...ఒక జగద్గురువు ఒక జ్యోతి

ప్రేమ అహింస త్యాగాలకు ప్రతిరూపమైన
ఆ బుద్ధున్ని ప్రతినిత్యం స్మరించుకుందాం
"బుద్ధం శరణం గచ్ఛామి"
"ధర్మం శరణం గచ్ఛామి"
"సంఘం శరణం గచ్ఛామి."
అంటూ...

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## రామన్నపేట మండల వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ



**విశ్వంభర, రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రైల్వే గేట్ కాటమయ్య గుడి దగ్గర ఉదయం 10 గంటలకు బుధవారం వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.రామన్నపేట మండల నూతన సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు రమేష్ రామన్నపేట, ఉపాధ్యక్షుడు చిందం భిక్షం తుమ్మలగూడెం, ప్రధాన కార్యదర్శి శ్యామల కృష్ణ కొమ్మాయిగూడెం , జాయింట్ సెక్రెటరీ శ్యామల బాలకృష్ణ బోగారం , కోశాధికారి శ్యామల నాగరాజు రామన్నపేట , ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిందం మంగయ్య లక్ష్మాపురం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్యామల బాల మల్లేష్ తుమ్మలగూడెం , క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్యామల గణేష్ తుమ్మలగూడెం , ఒంటెద్దు ఆనంద్ రామన్నపేట , ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘానికి ముందుకు తీసుకెళ్లి తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని, సంఘం అభివృద్ధి కోసం తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్ సభ్యులు శ్యామల బుచ్చయ్య, శ్యామల శంకరయ్య, శ్యామల సత్తయ్య, ఒంటెద్దు బక్కయ్య, చిందం సత్తయ్య, శ్యామల నరసింహ, బండారు దుర్గయ్య, ఒంటెద్దు మారయ్య, శ్యామల మహేష్, ఒంటెద్దు శ్రీశైలం, ఒంటెద్దు బాలకృష్ణ, శ్యామల నాగమూర్తి, బండారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి




**విశ్వంభర, జనగామ :** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేపు జరగబోయే సంస్థాగత నిర్మాణ సన్నాక సమావేశానికి అన్ని గ్రామాల నుండి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్, మహ్మద్ రసూల్, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, సీనియర్ నాయకులు కాశారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, ఓడపెల్లి రవీందర్, రెడ్డిరాజుల రమేశ్, దావెర అనిల్, తోటకూరి పాండు కృష్ణ, మహ్మద్ జాకీర్, రామచందర్ నాయక్, దొపాటి నర్సయ్య, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, యూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.